నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 7 జనవరి 2025 13 పేజీలు

### ఏడాదిలోనే 55వేల
## ఉద్యోగాలను భర్తీ చేశాం

**- ప్రతిపక్షాలు విమర్శలు మానుకోవాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

**సూర్య, జగిత్యాల టౌన్**

బీఆర్ఎస్ పార్టీ పదేళ్ళల్లో భర్తీ చేయని ఉద్యో గాలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 12 నెలల్లోనే 55 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. పంజాబ్ రాష్ట్రంలో 33 నెలల్లో 50 వేల ఉద్యోగాలు భర్తీ చేసి గొప్పగా చెప్పుకుంటున్నా రని ఏద్దేవా చేశారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటి పర్తి జీవన్ రెడ్డి సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు.చేసిన వాగ్దానాలను అమలు చేసెందుకు కాల పరిమితి ఐదు సంవత్సరా లున్నా కాంగ్రెస్ పార్టీ మాత్రం నిరుపేద వర్గాలకు సంక్షేమ పథలకాలను అందించేందుకు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే సంక్షేమ పథకాలను దశల వారీగా అమలు చేస్తున్నామన్నారు. రాజశేఖర్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా ఉచిత విద్యుత్ అమలు చేయగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం గృహ అవసరాలకు 200 (మిగతా 2లో)



### డ్రోన్ సేవలు మరింత
## విస్తృతంగా అమలుకు చర్యలు

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలో వ్యవసాయ రంగంలో డ్రోన్ సేవలు మరింత విస్తృతంగా అమలుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సోమవారం పెద్దపల్లి మండలంలోని బంధంపల్లిలోని విఘ్నేశ్వర డ్రోన్స్ సేల్స్ & సర్వీసెస్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆధునిక పద్ధతులలో వ్యవసాయం చేయడం ద్వారా రైతులకు మరింత లాభం లబ్ధి చేకూరుతుందని, వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా నాట్లు వేసిన తర్వాత డ్రోన్ ద్వారా పురుగుల మందు, గడ్డి మందు స్ప్రే చేయడం, ఎరువుల వినియోగం జరుపవచ్చని అన్నారు.బంధంపల్లిలోని శ్రీ విఘ్నేశ్వర డ్రోన్స్ సేల్స్ & సర్వీసెస్ 2024 జనవరిలో ప్రారంభించి సంవత్సర కాలంలో పెద్దపల్లి జిల్లాలో 22 డ్రోన్స్ విక్రయించడం జరిగిందని, ఈ డ్రోన్స్‌కు సర్వీస్ సెంటర్‌ను కూడా ఇక్కడ ఏర్పాటు చేశారని అన్నారు. ప్రస్తుతం విగ్నేశ్వర డ్రోన్స్ సేల్స్ అండ్ సర్వీసెస్ సెంటర్ వద్ద 5 డ్రోన్లు అద్దె పద్ధతిలో అందించేందుకు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు విగ్నేశ్వర డ్రోన్స్ సేల్స్ & సర్వీసెస్ (మిగతా 2లో)

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రజావాణికి వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన ్యమిస్తూ.. పరిష్కరించాలని ఆయా శాఖల అధికా రులకు కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావ ాణి నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్(స్థానిక సంస్థలు), లక్ష్మీ కిరణ్ (రెవిన్యూ), ఇన్చార్జి డిఆర్ఓ పవన్ కుమార్,ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబుతో కలిసి అర్జీలు స్వీకరించారు.ప్రజావాణికి మొత్తం 254 దరఖాస్తులు రాగా.. ఇందులో అత్యధికంగా కరీంనగర్ నగరపాలక సంస్థకు 46 వచ్చినట్లు అధికారులు తెలిపారు.

### ప్రజలకు ఇచ్చిన హామీలను
## ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం

- కోటి 13లక్షల విలువ గల చెక్కుల పంపిణీ
- రేవంత్ రెడ్డి ప్రతి రోజు 18 గంటలు కష్టపడుతున్నారు
- గల్ఫ్‌లో మరణించిన వారికి ఐదు లక్షలుఇస్తున్నాం
- చెక్కుల పంపిణీలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య - కథలాపూర్**

ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ ముందుకు వెళుతున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని ఎస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కళ్యాణ (మిగతా 2లో)



### బాధితులకు సత్వర
## న్యాయం చేయడానికే గ్రీవెన్స్ డే

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
-గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 21 ఫిర్యాదులు స్వీకరణ

2లో..

**సూర్య రాజన్న సిరిసిల్ల**





# ఏడాదిలోనే 55వేల ఉద్యోగాలను భర్తీ చేశాం

**(మొదటి పేజి తరువాయి)**

యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అమలు చేస్తుందన్నారు. వంట గ్యాస్ మహిళకు ఆర్థిక భారం పడకుండా మూడు నెలల్లో 500లకే అమలు చేసినమన్నారు. ఏక మొత్తంగా రుణ మాఫీ చేయడం కాంగ్రెస్ పార్టీకే మాత్రమే సాధ్యమైందని యూపీఏ ప్రభు త్వం రైతులను రుణ విముక్తులను చేసేందుకు ఏక మొత్తంగా లక్ష రూపాయలు రుణ మాఫీ చేసి0దని కానీ బీజేపీ కనీసం రైతులకు రుణ మాఫీ చేయాలనే ఆలోచన కూడా చేయలేదనీ జీవన్ రెడ్డి విమర్శించారు. రైతులకు ఎంత భూమి ఉన్న పీఎం కిసాన్ యోజన కింద కేవలం ఇచ్చేది కేవలం ఆరు వేల మాత్రమేనని అది కూడా మూడు దశల్లో ఇస్తున్నారని, బి ఆర్ ఎస్ పార్టీ మొదటి సారి అధికారంలోకి వచ్చిన తర్వాత విడతల వారీగా ఐదేళ్లు రుణమాఫీ చేసిందని విమర్శించారు.ఎన్నికల్లో లబ్ధి పొందేం దుకు కలెక్టర్లకు మౌఖిక ఆదేశాలు జారీ చేసి, ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలతో సంబంధం లేకుండా సాగు చేయాని భూములను కూడా రైతు పెట్టుబడి ఇచ్చి ప్రజా ధనం దుర్వినియోగం చేశారని జీవన్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు రేషన్ కార్డు ఆరోగ్య భద్రత..జనవరి 26 నుండి రేషన్ కార్డులు జారీ చేస్తున్నామన్నారు.ప్రతి పక్షాలు ప్రభుత్వాన్ని విమర్శలు చేయడమే కాదు.. మంచిని కూడా గ్రహించాలి జీవన్ రెడ్డి హితవు పలికారు. సమావేశంలో నాయకులు విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి, బండ శంకర్, పుప్పాల అశోక్, దుర్గయ్య, బీరం రాజేష్, గుంటి జగదీశ్వర్, చందా రాధ కిషన్,కమటాల శ్రీనివాస్,స్వామి రెడ్డి, పరీక్షిత్ రెడ్డి, లైశెట్టి విజయ్, బొల్లి శేఖర్, ధర రమేష్ బాబు, భారీ, గంగం మహేష్, రజినీకాంత్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిభావంతుల వెలికితీసేందుకు క్రీడలు దోహదపడతాయి

**- సీఎం కప్ టోర్నమెంట్ విజేతలను అభినందించిన జిల్లా కలెక్టర్**

**సూర్య జగిత్యాల అర్బన్**



గ్రామీణ స్థాయిలో క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకే సీఎం కప్-2024 టోర్నమెంట్ నిర్వహించిన్నట్లు జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ అన్నారు. జగిత్యాల జిల్లాలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ అథారిటీ వారు నిర్వహించిన టోర్నమెంట్ లో వివిధ క్రీడాంశాల్లో ప్రతిభ కనబరిచి జిల్లా, రాష్ట్ర స్థాయిలో విజేతలుగా నిలిచిన పలువురు విద్యార్థిని విద్యార్థులకు కలెక్టర్ ప్రజావాణి ఆడిటోరియంలో అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చదువుతోపాటు వివిధ క్రీడల్లో కూడా పాలు పంచుకొని శారీరక మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని వారు అన్నారు. శారీరక దృఢత్వం వల్ల మానసిక స్థైర్యం పెంపొందుతుంది అని హితవు పలికారు. అనంతరం జగిత్యాల జిల్లా మల్యాల మండలం తాటిపెల్లి టీ జీ ఆర్ ఎస్ జే సీ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జగిత్యాల కు చెందిన కోలాపురి తేజస్విని 44 కేజీల బాక్సింగ్ పోటీలలో బాలికల విభాగంలో రాష్ట్రస్థాయి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్న సందర్భంగా విజేత ను కలెక్టర్ బి సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ బి ఎస్ లత తదితరులు ప్రశంసించారు. బాలుర బాక్సింగ్ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో జగిత్యాల పురాతన పాఠశాల కు చెందిన 9వ తరగతి విద్యార్థి వి.అఖిల్ రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానం, అలాగే కళాశాల విద్యార్థుల విభాగం లో జగిత్యాల కు చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థి జే బాలాజీ బాక్సింగ్ లో తృతీయ స్థానంలో నిలిచారు. ఇందులో గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మానస, పీటీ మధులిక, కేసులో ఇండియా బాక్సింగ్ కోచ్ ఎన్ నవీన్ తదితరులు పాల్గొన్నారు. యోగ పోటీలోబీ జగిత్యాల పట్టణానికి చెందిన కేజీఆర్ హై స్కూల్లో ఏడవ తరగతి విద్యార్థి ఎల్ సాయి ప్రణయ్ యోగ పోటీలలో రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానంలో నిలిచారు. ఇందులో పాఠశాల ప్రధానో పాధ్యాయులు అడ్లగట్ల సనత్ కుమార్, యోగ మాస్టర్ తదితర అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం

**(మొదటి పేజి తరువాయి)**

లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆనంతరం ఆయనను మాట్లాడుతూ ఒక కోటి 13 లక్షల విలువ గల 113 కళ్యాణ లక్ష్మి, శాది ముబారక్, రూ: 23 లక్షల 47 వేల 58 ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను అందించారు .ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసుకుంటూ ముందుకు వెళు తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా ము%శీ%ద ుకుపోతున్నామని , ముఖ్య మంత్రి రోజుకు 18 గంటలు కష్ట పడి రాష్ట్రాన్ని గాడిన పెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన రాష్ట్రంలో ఎలాంటి సంక్షేమ పథకాలు ఆపకుండా అమలు చేస్తున్నామని అన్నారు.గల్ఫ్ లో మరణించిన కుటుంబాలకు రూ: ఐదు లక్షలు ఇస్తామని గత ప్రభుత్వం మోసం చేసిందని,ఈ ప్రజా ప్రభుత్వంలో గల్ఫ్ లో మరణించిన వారికి ఐదు లక్షల ఎక్సగ్రేసియా అందజేయడంతో పాటు వారికి ప్రత్యేక పాలసీ తేవడం జరిందని అన్నారు. ఇప్పటికే ఆడ తల్లులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం,200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక పథకాలు అమలు చేస్తున్నామని అన్నారు. మన ప్రాంతంలో వరద కాలువ తో పాటు శ్రీ రామ సాగర్, పోచంపాడు ప్రాజెక్టు వంటి అనేక ప్రాజెక్టు నిర్మించిందని,రైతులకు ఉచిత కరెంటు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు, పేదవారికి ఉపాధి హామీ పథకం వంటి పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే రూపు దిద్దుకున్నాయని అన్నారు. రైతులకు దేశ చరిత్రలోనే రూ:21 వేల కోట్లు రుణమాఫీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇప్పటికే సూరమ్మ ప్రాజెక్టు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, కుడి ఎడమ కాలువల నిర్మాణం కు సుమారు 526 ఎకరాల భూ సేకరణ కు నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం ఏటా రైతులకు రైతు బంధు రూ: పది వేలు ఇస్తే ప్రజా ప్రభుత్వం రూ: 12 వేలు ఇస్తుందని అన్నారు. ఇందిరమ్మ భరోసా పథకం ద్వారా వ్యవసాయ కూలీల కుటుంబాలకు రూ:12 వేలు నగదు సహాయం ఆర్థిక సహాయం పంపిణీ చేస్తుందని అన్నారు.భారత రాజ్యాంగము అమలులోకి వచ్చి జనవరి 26 నాటికి 75 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా అదే రోజు రైతులకు రైతు ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పూంద్ర నారాయణ రెడ్డి, వైస్ చైర్మన్ పులి శిరీష, తహశీల్దారు వినోద్ కుమార్, ఎంపిడిఓ శంకర్, డిటీ శ్రీనివాస్, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు , తదితరులు ఉన్నారు.

## సుందరాకాండ పారాయణం తో భగవంతుని అనుగ్రహం

**- బ్రహ్మశ్రీ సోమయాజులు**

**సూర్య, హుజురాబాద్:(9)**



ప్రస్తుత యాంత్రిక యుగంలో ప్రజలకు భగవంతుని అనుగ్రహం పొందడానికి సుందరాకాండ పారాయణం అవసరమని శృంగేరి పౌరాణికులు, బ్రహ్మశ్రీ వంగల సోమయాజులు అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో సుందరాకాండ పారాయణం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుందరాకాండ పారాయణం చదివిన, విన్న పుణ్యం లభిస్తుందని అన్నారు. లోకంలో విజ్ఞులైన వారు సుందరాకాండ పారాయణమును ప్రథమంగా ఉంటుందంటారు. వాల్మీకి రచించిన రామాయణంలోని ప్రఖ్యాతిగాంచిన కాండం సుందరాకాండ అని, ఎటువంటి ఆపదలు కలిగిన వాటిన అధిగమించడానికి భక్తులు పారాయణం చేయాలని అన్నారు. శ్రీరాముని అనుగ్రహం పొందడానికి సుందరాకాండ పారాయణం తప్పనిసరి అని అన్నారు. రామాయణంలో సుందరాకాండ అధ్యాయాన్ని ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని లేదా వినాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

# బాధితులకు సత్వర న్యాయం చేయడానికే గ్రీవెన్స్ డే

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

ప్రజల నుండి స్వీకరించిన ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఆయన బాధితుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 21 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశిం చినట్లు వెల్లడించారు.భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు.గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తు న్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# డ్రోన్ సేవలు మరింత విస్తృతంగా అమలుకు చర్యలు

**(మొదటి పేజి తరువాయి)**

ద్వారా 2 బ్యాచ్లలో శిక్షణ అందించడం జరిగిందని, వీరికి త్వరలో సర్టిఫికేషన్ కూడా అందిస్తామని అన్నారు. రానున్న రోజులలో డ్రోన్స్ సౌలభ్యం మరింత విస్తరించే దిశగా చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వం ద్వారా సబ్సిడీలను వినియోగిస్తూ యువతీ యువకులకు నైపుణ్య శిక్షణ అందించి మరింత విస్తృతంగా వ్యవసాయ యాంత్రికరణకు చర్యలు చేపడతామని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆది రెడ్డి, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# అంబేద్కర్ కాంస్య విగ్రహం ఏర్పాటుపై హర్షం వ్యక్తం

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు ధన్యవాదాలు**

**సూర్య వేములవాడ**

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని వేములవాడ పట్టణంలో అంబేద్కర్ విగ్రహ చౌరస్తా అభివృద్ధిలో భాగంగాఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంపై అంబేద్కర్ విగ్రహ డెవలప్మెంట్ జీఏసి హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ను అంబేద్కర్ విగ్రహ డెవలప్మెంట్ జేఏసీ తరఫున ఘనంగాసన్మానించి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహ డెవలప్మెంట్ జేఏసీ సభ్యులు మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి అభివృద్ధికి నోచుకోని నవభారత నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని బహుజన ముద్దుబిడ్డ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో అభివృద్ధి జరగడం చాలా సంతోషకరమని అన్నారు. వేములవాడ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా పునర్నిర్మాణం, 9 ఫీట్ల కాంస్య విగ్రహ ఏర్పాటు ప్రభుత్వం నుండి ఉత్తర్వులు చేయడం హర్షించదగ్గ విషయమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే శ్రీనివాస్ సూచన మేరకు అంబేద్కర్ విగ్రహ డెవలప్మెంట్ కమిటీ నిర్మాణం ఈ వారంలో జరుగుతుందని తెలియజేశారు. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటులో అంబేద్కర్ అభిమాన, ప్రజాసంఘాల నాయకులు సహకరించి మహనీయుని స్ఫూర్తిని భావి తరాలకు అందించే విధంగా అంబేద్కర్ చౌరస్తా, విగ్రహ అభివృద్ధిని చేసుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జింక శ్రీధర్, మూల కిషోర్, గుండ థామస్, బత్తుల కమలాకర్, ఆవునూరి ప్రభాకర్, బొడ్డు రాములు, గుడిసె మనోజ్ కుమార్, సంటి మహేష్, పిట్టల సతీష్, నీరేటి ప్రసాద్, తాళ్లపల్లి నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## టి.జి.ఓ. అసోసియేషన్ కార్యవర్గ సభ్యుల విస్తరణ

**- సిరిసిల్ల టిజిఓ ఆఫీస్ బెరియర్స్ నియామకం**

**- పబ్లిసిటీ సెక్రటరీ గా జిల్లా పౌర సంబంధాల అధికారి వంగరి శ్రీధర్**

**- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ చేతుల మీదుగా ప్రొసీడింగ్స్ అందజేత**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం నూతన కార్యవర్గ సభ్యుల నియామకం సోమవారం జరిగింది. తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాజ్యాంగం లోని నిబంధనల మేరకు డిసెంబర్ 11, 2024 న సిరిసిల్ల జిల్లాలో నిర్వహించిన సమావేశంలో 2024-25 నుంచి 2026-27 వరకు 3 సంవత్సరాలకు గాను ఏకగ్రీవంగా ఆఫీస్ బెరియర్స్ ఎంపిక చేశారు.తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా శివ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జి.హెచ్.ఎం. ఎల్ మోతిలాల్, జాయింట్ సెక్రెటరీగా ఈఈ రోడ్లు భవనాల శాఖ కార్యాలయం



లో డిఎంఓగా పనిచేస్తున్న జి.అనిల్ కుమార్, పబ్లిసిటీ సెక్రటరీ గా జిల్లా పౌర సంబంధాల అధికారి వంగరి శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా వేములవాడ మిషన్ భగీరథ గ్రిడ్ చెందిన ఏఈఈ కంది వినయ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం సిరిసిల్ల జిల్లాకు సంబంధించిన ఆఫీస్ బేరర్స్ నియామకాలకు సంబంధించిన ప్రొసీడింగ్స్ ను అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ చేతుల మీదుగా సంబంధిత అధికారులకు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సమర సేన, సెక్రెటరీ జబీ, సహ అధ్యక్షులు జోగం రాజు, కోశాధికారి అహ్మద్ రసూల్, ఉప అధ్యక్షులు అంజి రెడ్డి, అబ్దుల్ వాజీద్, జాయింట్ సెక్రటరీలు శ్రీకాంత్, చంద్రకళ, అనిల్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సాగర్, ప్రచార కార్యదర్శి వంగరీ శ్రీధర్, క్రీడల కార్యదర్శి లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులు కవిత, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసాపై ప్రభుత్వం మాట మార్చిందంటూ బిఆర్ఎస్ శ్రేణుల నిరసన

**- ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ మోస పూరితం - ఏగ్గోట్టిన రైతు భరోసా ఎప్పుడు వేస్తారు?**

**- బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటస్వామి గౌడ్**

**సూర్య గంభీరావుపేట**

రైతు భరోసాపై కాంగ్రెస్ ప్రభుత్వం మాట మార్చిందని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ మోసపూరితమని, ఎగ్గొట్టిన రైతు భరోసా ఎప్పుడు వేస్తారని మండల పార్టీ బీఆర్ఎస్ అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి గౌడ్, పట్టణ శాఖ అధ్యక్షుడు వెంకట్ యాదవ్‌లు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రతి రైతుకు రైతు భరోసా సాయం హామీ ఇచ్చి మోసం చేసిందంటూ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు సోమవారం రోజున గంభీరావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద స్థానిక నాయకులతో కలిసి రైతు భరోసా తగ్గించారాని ప్రభుత్వం పై నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ రైతు భరోసా సాయం ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చాక ఇప్పటికీ రెండు పంటలకు రైతులకు సహాయం అందించకపోగా ఇప్పుడు ఎకరాకు కేవలం రూ.12 వేలు మాత్రమే ఇస్తామని మాట మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి పై తీవ్రంగా విమర్శించారు. రెండు పంటలకు గాను ఎగ్గొట్టిన రైతు భరోసా ఎప్పుడు వేస్తారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు ఎడబోయిన రత్నాకర్ సీనియర్ నాయకులు




లింగన్న గారి దయాకర్ రావు, గోగు లింగం యాదవ్ ముచ్చర్ల మల్లేశం యాదవ్,ధ్యానబోయిన రాజేందర్ గంధ్యాడపు రాజు హన్మంత్ రెడ్డి, ఏడబోయిన రాజు సురేందర్ రెడ్డి వహిద్ ఆనందం గౌర్రె కిషోర్ బండి రాజు కొత్తపల్లి శ్రీనివాస్ దోసల శంకర్ బండ రమేష్ నర్సింగరావులతో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవా చేసేందుకే ఏర్పడ్డ ఇల్లంతకుంటలో అలయన్స్ క్లబ్

**సూర్య.ఇల్లంతకుంట**

సమాజ సేవ చేసేందుకే మండల కేంద్రమైన ఇల్లంతకుంటలో లయన్స్ క్లబ్ ఏర్పాటు నూతనంగా అధ్యక్ష, కార్యదర్శులతో కమిటీ ఎన్నుకోబడింది.అనంతరం లయన్స్ క్లబ్ నూతన కమిటీ సభ్యులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా అలయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్ డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్ మాట్లాడుతూ అలయన్స్ క్లబ్ ను ఇల్లంతకుంట మండలంలో ఏర్పాటు చేసినందుకు శుభాకాంక్షలు తెలిపారు. నూతనంగా ఏర్పడిన అలయన్స్ క్లబ్ అధ్యక్షుడు అల్లాడి ఆనంద్ శర్మ, ప్రధాన కార్యదర్శి కూనబోయిన బాలరాజు, కోశాధికారి




మొగిల్ల బాబు, పీ.ఆర్.ఓ బండారి నర్సయ్య, కార్యవర్గ సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు.సమాజసేవ చేసేందుకు 137-A అలయన్స్ క్లబ్ ఏర్పడిందని, క్లబ్ ను ముందుకు నడిపించేందుకు ప్రతి ఒక్కరి సహాయ సహకారలు ఉండాలని సూచించారు. రాబోయే సంక్రాంతి పండగను పురస్కరించుకొని అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆడవారికి ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతుల ప్రధానం చేయాలనీ, అత్యవసర సమయాలలో ప్రజలను ఆదుకునేందుకు రక్తదానం, అవయవధానం వంటి కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అలయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ వెంకటేశ్వర్లు, మహేష్, శ్యామ్, నాగరాజు, మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య, మాజీ సర్పంచులు కూనబోయిన భాగ్యలక్ష్మి-బాలరాజు, మామిడి సంజీవ్, మాజీ ఎంపిటిసిలు కోహెడ భాస్కర్, కీసరి కనుకయ్య, అలయన్స్ క్లబ్ జాయింట్ పీ.ఆర్.ఓ పర్స ఐలయ్య, అలయన్స్ క్లబ్ మీడియా ఇంచార్జ్ దయ్యాల సురేష్, కమిటీ సభ్యులు నార్ల లక్ష్మణ్, తిరుపతి, సత్యనారాయణ, మామిడి రాజెల్లం, సార మల్లేశం, దినేష్, బండారి మాధవి, గడ్డం రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరం

**సూర్య తంగళ్లపల్లి**

బద్దెనపల్లి గ్రామంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి ఆదేశాల మేరకు డాక్టర్ మహేశ్వరి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో



108 మంది విద్యార్థు లకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు.ఈ వైద్య శిబిరంలో సూపర్వైజర్లు కె.రాజు, కె.కవిత, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఓటర్ల తుది జాబితా విడుదల

**- 4 లక్షల 76 వేల 345 ఓటర్లతో తుది ఓటరు జాబితా**

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



రాజన్న సిరిసిల్ల జిల్లాలో భారత్ ఎన్నికల సంఘం ఆదేశాలు అనుసరించి ప్రత్యేక ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం 2025 లో భాగంగా 4 లక్షల 76 వేల 345 ఓటర్లతో జిల్లా తుది ఓటరు జాబితా విడుదల చేశామని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. సిరిసిల్ల జిల్లాలో 2 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని, వీటికి సంబంధించి మొత్తం 4 లక్షల 76 వేల 345 ఓటర్లతో తుది ఓటర్ జాబితా తయారు చేశామని, మహిళా ఓటర్లు 2 లక్షల 47 వేల 46 మంది, పురుష ఓటర్లు 2 లక్షల 29 వేల 352 మంది, ఇతర ఓటర్లు 37 మంది నమోదయ్యారని తెలిపారు. జిల్లాలో మొత్తం 169 సర్వీస్ ఓట్లు ఉన్నాయని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

## తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

**సూర్య రాజన్న సిరిసిల్ల**



తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. తెలంగాణ గెజిల్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆద్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను రూపొందించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, టీజీఓ యూనియన్ కార్యవర్గ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీజీఓ అధ్యక్షులు సమర సేన్ దేవానంద్, కార్యదర్శి ఎస్ డీ జబీ ఉల్లా, జిల్లా అధికారుల సంఘం అధ్యక్షులు రవీందర్ రెడ్డి, కార్యదర్శి శేషాద్రి,సహ అధ్యక్షులు జోగం రాజు, కోశాధికారి అహ్మద్ రసూల్, ఉప అధ్యక్షులు అంజి రెడ్డి, అబ్దుల్ వాజీద్, జాయింట్ సెక్రటరీలు శ్రీకాంత్, చంద్రకళ, అనిల్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సాగర్, ప్రచార కార్యదర్శి వి. శ్రీధర్, క్రీడల కార్యదర్శి లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులు కవిత, వినయ్ ఆయా శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండలం ఇందిరమ్మ కాలనీ(టెక్స్టైల్ పార్క్) మాజీ సర్పంచ్ బైరి శ్రీవాణి -రమేష్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్‌ను సిరిసిల్ల కాంగ్రెస్ నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ మాజీ సర్పంచ్ బైరి శ్రీవాణి-రమేష్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించడం చాలా ఆనందాన్ని కలిగించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్ జె టోనీ,సీనియర్ నాయకులు వైద్య శివ ప్రసాద్,మాజీ ఎంపీటీసీ బైర్నేని రాము, మునిగేల రాజు,గుగ్గిళ్ల భరత్ సారంపల్లి,జిల్లా కాంగ్రెస్ పార్టీ స్పోక్స్ పర్సన్ లీగల్ సెల్, న్యాయవాది బొద్దుల రాజేష్,అన్నల్ దాస్ బాను, భీమవరం శ్రీనివాస్,శివ గౌడ్,సింగర్ నాగరాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పులి మాస్క్‌తో దెబ్బకు కోతుల పరార్

**- వినూత్న ప్రయత్నం చేసిన కృష్ణ యాదవ్**

**సూర్య గంభీరావుపేట**



కొండెంగలతో కోతులను తరిమికొట్టడం మీరు వినే ఉంటారు. కానీ ఓ వినూత్న ప్రయత్నంతో రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన రైతు కృష్ణ యాదవ్ తన జామ తోట పంటను కాపాడుకోవడానికి పులి మాస్కు ముఖానికి పెట్టుకుని కోతుల బెడదను దూరం చేసుకున్నాడు. కోతుల బెడద తీవ్రంగా పెరిగిపోయింది. కోతుల వలన పంటలకు నష్టం కలిగిస్తుండడంతో వెరైటీగా రైతు ఆలోచన పులి బొమ్మ మాస్క్‌ను ప్రయోగించగా సత్ఫలితం వచ్చింది. పులి బొమ్మతో పంట పొలాల్లో ఉన్న కోతుల దగ్గరికి వెళ్ళగా అవి చూసి బెదిరుతున్న కోతులు ఆ సమీపంలోకి రావడం లేదని రైతు కృష్ణ యాదవ్ తెలిపారు.

## ఎస్సై కొట్టిండు అని ఎస్పీకి ఫిర్యాధు చేసిన యువకుడు

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రములో రాచకొండ రాజేందర్ వారి కుటుంబ సభ్యులు వీరి ఇంటి వద్ద సోమవారం విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శనివారం రాత్రి సమయంలో కొడిమ్యాల మండల కేంద్రంలో బస్టాండ్ ప్రాంతంలో ఎస్సై సందీప్ తన సిబ్బందితో కలిసి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించారు.ఈ సమయంలో రాచకొండ రాజేందర్ అనే యువకుడు పట్టించుకోకుండా వెళ్లిపోయడు దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన ఎస్ఐ యువకున్ని ట్రేస్ చేసి అతని ఇంటికి వెళ్లి బయటకు ఈడ్చుకొని వచ్చి నడిరోడ్డుపై లాఠీ విరిగేదాక కొట్టారు అని అన్నారు. ఇంట్లో ఉన్న రాజేందర్ భార్య, తల్లి వచ్చి ఎస్ఐ కాళ్ల మీద పడి వేడుకున్న కనికరించకుండా తీవ్రంగా దాడి చేశాడు. ఈ దాడిలో రాజేందర్ చెవి కర్ణభేరి పగిలిపోవడంతో సోమవారం హాస్పిటల్‌కి వెళ్లి ట్రీట్మెంట్ తీసుకున్న అనంతరం జగిత్యాల ఎస్పీకి ఫిర్యాదు చేశాడు. తనపై దాడి చేసిన ఎస్ఐ, కానిస్టేబుల్ పై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని ప్రెస్ మీట్ లో వేడుకున్నాడు.విలేకరుల సమావేశంలో రాచకొండ రాజేందర్ తో పాటు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. సోమవారం ఒకే రోజు ఎస్సై సందీప్‌పై ఎస్పీకి రెండు ఫిర్యాదులు వెళ్లినట్లు భాదితులు తెలిపారు. కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన నాంపల్లి హన్మండ్లు, శ్రీధర్, శ్రీకాంత్ అనే వ్యక్తులు కొడిమ్యాల ఎస్సై సందీప్ తమ పైన ఎలాంటి విచారణ జరుపకుండా అక్రమ కేసు నమోదు చేశాడని ఎస్పీకి ఫిర్యాదు చేశారు.కాగా ఈ విషయంపై ఎస్ఐ సందీప్‌ను వివరణ కోరగా డ్రంక్ అండ్ డ్రైవ్‌లో సహారించకుండా పోలీసుల పైకి దురుసుగా ప్రవర్తించినందుకు, ర్యాష్ డ్రైవింగ్ చేసినందుకు అతనిపై కేసు నమోదు చేశాం అని రాజేందర్‌ను కొట్టలేదు. అని అతనిపై ఎలాంటి దాడి చేయలేదు అని తెలిపారు.

## పూత రానీ మామిడి తోటలకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**- ఉద్యాన శాఖ అధికారిని కె. స్వాతి**

**సూర్య, రాయికల్**



రాయికల్ మండలంలోని భూపతిపూర్ గ్రామంలోని మామిడి తోటలను ఉద్యాన శాఖ నియోజకవర్గ అధికారిని కందుకూరి స్వాతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం మామిడి తోటల్లో ఇంకా పూత రాని తోటలకు 13-0-45 1కే.జి, బోరాన్ 100 గ్రాములు,100 లీటర్ల నీటిలో కలిపి స్ప్రే చేయాలనీ, పూత వచ్చిన తోటల్లో పలుచగా తేలిక పాటి నీటి తడి అందించాలన్నారు.పచ్చి పూత దశలోనే తేనెమంచు పురుగు రాకుండా తయోమెతోక్సిమ్ 4గ్రాములు లేదా ఫిప్రోనిల్ 20 మి.లి. లేదా ఇమిడాక్లోప్రిడ్ 4మి.లి,కార్బడేజం, మాన్కోజబ్ 20 గ్రాములు 10 లీటర్ల నీటిలో కలిపి స్ప్రే చేయాలనీ రైతులకు సూచించారు.బూడిద తెగులు ఆశిస్తే హేక్సకొనాజోలు 20మి.లి.10 లీటర్ల నీట్లో కలిపి స్ప్రే చేయాలనీ,తెల్ల పూత దశలో ఎలాంటి పురుగు మందులు స్ప్రే చేయరాదనీ ఆమె తెలిపారు. పిందెలు బఠాణి సైజు దశలో ప్లానోఫిక్స్ 4.5మి.లి, 10 లీటర్ల నీటిలో కల్పి స్ప్రే చేయడం ద్వారా పిందెలు రాలడాన్ని అరికట్టవచ్చుఅని,చెట్లకు కంపోస్ట్, యూరియా, పోటాష్ ఎరువులు ఇవ్వాలన్నారు.పిందెలు నిమ్మకాయ సైజు దశలో 13-0-45 1కే.జి., 100 లీటర్ల నీటిలో కల్పి స్ప్రే చేయడం ద్వారా కాయ సైజు త్వరగా పెరుగుతుందనీ,మామిడిలో 1000 పూలల్లో 1 మాత్రమే ఆడ పువ్వు ఉండి,మిగతా మగ పూలు ఫలాదీకరణం చెందక రాలిపోతాయనీ,పిందె దశలో సక్రమంగా నీటి తడులు అందించాలి లేదా డ్రిప్ ద్వారా ఇవ్వాలనీ మామిడి రైతులకు ఆమె సూచించారు. వీరి వెంట వ్యవసాయ శాఖ అధికారులు,్రైతులు తదితరులు పాల్గొన్నారు.

## త్రీఫేస్ లైన్‌కు భూమి పూజ చేసిన జువ్వాడి

**సూర్య-కోరుట్ల రూరల్**



మండలంలోని ధర్మారం గ్రామంలో ధర్మారం టౌన్‌లో త్రీఫేస్ లైనుకు 10 లక్షలరూపాయలు మంజూరు చేయించి, ఈరోజు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించిన జువాడి నరసింహారావు, త్రీఫేస్ లైన్ మంజూరు కు కృషి చేసిన చేసిన తెలంగాణ డిప్యూటీ సీఎం, విద్యుత్ శాఖ మంత్రి బట్టి విక్రమార్కకు జువ్వాడి నర్సింగరావుకు, ధన్యవాదాలు తెలిపిన ధర్మారం గ్రామ ప్రజలు ఈ ఈ కార్యక్రమంలో పాల్గొన్న లైన్మెన్ శంకర్ అసిస్టెంట్ లైన్మెన్ వినీత్ మాజీ ఎంపిటిసి సుభాష్ రెడ్డి మాజీ సర్పంచ్ రాజేందర్ మాజీ ఉపసర్పంచ్ రంజిత్ రెడ్డి గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ పోతన్న సాగర్ గంగాధర్ మహేష్ గణేష్ ఇబ్రహీం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉపకార వేతనాలకు దరఖాస్తుల గడువు పొడగింపు

**సూర్య జగిత్యాల**

2024-25న విద్యా సంవత్సరమునకు గాను ఎస్సి, ఎస్టీ, బిసి, ఓసి, మైనారిటీ విద్యార్థిని విద్యార్థులు పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్ (ఉపకార వేతనములు)లకు దరఖాస్తులు చేసుకోవడానికి గడువు తేదీ పొడగించినట్టు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి 31వ తేదీలోపు అర్హులైన విద్యార్థులు ధరఖాస్తు చేసుకునే విధంగా ఆయా కలశాలల ప్రిన్సిపాళ్లు చర్యలు చేపట్టాలన్నారు.

## విద్యార్థులకు అల్పాహారానికి శ్రీ కృష్ణా ఫౌండేషన్ విరాళం

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండలం తుంగుర్ జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్‌లో పదవ తరగతి చదివే విద్యార్థులకు బోర్డు పరీక్షల నిమిత్తం సంసిద్ధం అవ్వడం కోసం, ప్రతి రోజు సాయం కాలం అల్పాహారం అందించేందుకు అయ్యే ఖర్చులు నిమిత్తం శ్రీ క్రష్ణా ఫౌండేషన్ వారు సోమవారం రూ. 10, 000 విరాళంగా అందజేశారు. శ్రీ కృష్ణ ఫౌండేషన్ అధినేత ఓగుల అజయ్ మాట్లాడుతూ తుంగుర్ లో చదివే విద్యార్థులు మెరుగైన ఫలితాలను సాధించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు భాస్కర్ రెడ్డి,ఇతర ఉపాధ్యాయులు, శ్రీ కృష్ణ ఫౌండేషన్ అధ్యక్షులు ఓగులా అజయ్ సభ్యులు రాకేష్,మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## పిఆర్టియు టిఎస్ డైరీ కలెక్టర్‌కు అందించిన నాయకులు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కలెక్టర్ బుడుమజ్జి సత్య ప్రసాద్‌కు పిఆర్టియు టిఎస్ 2025 సంఘ డైరీని సంఘ నాయకులు సోమవారం కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, రత్నాకర్, రాజేందర్ రెడ్డి, భూపతి రావు, సారంగాపూర్ మండల అధ్యక్షులు శంకరయ్య పాల్గొన్నారు.

## ఘనంగా గురు గోబింద్ సింగ్ జీ మహారాజ్ 358వ జయంతి

**సూర్య జగిత్యాల**



జగిత్యాల తారకరామానగర్‌లో తమ త్యాగాలకు తమ ఉనికిని మంచిని మానవత్వంన్ని బోధించి మంచి మార్గంలో నడుస్తూ నలుగురుకి సహాయ పడేలా విరాత్వానికి నిదర్శనంగా నిలిచేల యువత ఎల్లపుడు ఉండాలని కోరుకున్న మహనీయులు శ్రీగురు గోబింద్ సింగ్ జీ సర్దార్ జయంతి వేడుకలు తారకరామానగర్ సర్దార్ సంఘ పెద్దలు సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సామాజిక సేవకులు చింత సుధీర్ ను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. అనంతరం అన్నదానం చేయగా అధిక సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.

## జాతీయస్థాయికి ఎంపిక కావాలి

**- అడిషనల్ కలెక్టర్ గౌతంరెడ్డి**

**సూర్య జగిత్యాల**




గత నెలలో స్థానిక ఓల్డ్ హై స్కూల్ జగిత్యాల లో జరిగిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ ఇన్స్పైర్ అవార్డ్స్ ప్రదర్శనలలో ఎంపికైన 22 మంది మంది విద్యార్థులు ఈనెల 7 నుండి 9 వరకు మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల లో జరుగుచున్న రాష్ట్రస్థాయి రాజ్య స్తరీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన, రాష్ట్ర ఇన్స్పైర్ అవార్డుల ప్రదర్శన లో పాల్గొనుటకు వెళుతున్న విద్యార్థుల బస్సుకు అడిషనల్ కలెక్టర్ గౌతంరెడ్డి జెండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి ప్రదర్శనలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికై మన జగిత్యాల జిల్లాకు గుర్తింపు తేవాలని వారు కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాము, సైన్స్ ఆఫీసర్ రాజశేఖర్, సెక్టోరియల్ ఆఫీసర్ రాజేష్, డిసిఇబి సెక్రెటరీ మురళీ మనోహర చారి, పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు, గైడ్ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన పోలీసులు

**సూర్య బీర్పూర్**



బీర్పూర్ మండలం మతిస్థిమితం కోల్పోయి బట్టలు లేకుండా రోడ్డు పై తిరుగుతున్న వ్యక్తిని బీర్పూర్కానిస్టేబుల్లు అయినా శ్రీకాంత్ సత్యనారాయణలు అతన్ని చేరదీసి అతనికి బట్టలు వేసి అతనికి ఆకలిగా ఉంటే అన్నం పెట్టి అతని వివరాలు తెల్సుకొని వారి కుటుంబకులకు సమాచారం అందజేశారు. బీర్పూర్ పోలీసులు చాటిన మానవత్వానికి బీర్పూర్ మండల ఎస్ ఐ కుమారస్వామి, మండల ప్రజలు ప్రశాంసాలు వ్యక్తం చేశారు.

## మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల పురపాలక సంఘ కార్యాలయంలో చైర్ పర్సన్ అన్నం లావణ్య అధ్యక్షతన సోమవారం కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్వహించారు. సమావేశం ప్రారంభానికి ముందు స్వర్గీయ మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కి శ్రద్ధాంజలి గటిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం సాధారణ సమావేశం ప్రారంభించి, 23 అంశాలను పొందుపరచగా అంశాలను కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఛైర్ పర్సన్ అన్నం లావణ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్, మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, డి.ఇ.ఇ సురేష్, మేనేజర్ సి.హెచ్. శ్రీనివాస్, టి.పి.ఓ ఎ.ప్రవీణ్ కుమార్, జె.ఎ.ఓ వి.శివకుమార్, ఏ.ఇ అరుణ్ కుమార్ కౌన్సిలర్స్, కో-ఆప్షన్ సభ్యులు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## రైతు చనిపోతే వ్యవసాయాధికారులకు సమాచారం అందించండి

**- మండల వ్యవసాయాధికారి యోగిత**

**సూర్య - కథలాపూర్**



గ్రామల్లో రైతు మరణిస్తే వెంటనే వ్యవసాయాదికారులకు సమాచారం అందించాలని సోమవారం మండల వ్యవసాయాధికారి యోగిత పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న రైతు భీమా పథకం, ఈ పథకంలో నమోదు చేసుకున్న రైతు ఎ కారణంగా మృతి చెందిన ప్రభుత్వం మరణించిన వ్యక్తి నామిని కి రూ: ఐదు లక్షల భీమా చెల్లిస్తుందని తెలిపారు. మరణించిన వారి మరణ ధృవీకరణ పత్రం, ఆదార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం, నామిని ఆదార్ కార్డు, బ్యాంకు అకౌంట్ పాసు బుక్కు వ్యవసాయాధికారులకు అందజేస్తే వారం రోజుల్లో డబ్బులు బ్యాంకులో జమ అవుతాయని తెలిపారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
మంగళవారం 7 జనవరి 2025 5

# 'ఖని'లో టౌన్ ప్లానింగ్ అధికారి దిష్టిబొమ్మ దగ్ధానికి యత్నం

## - అడ్డుకున్న పోలీసులు - అక్రమ నిర్మాణాలపై ఇప్పటికైనా చర్యలు తీసుకోండి
## - ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య

**సూర్య-గోదావరిఖని**



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన టౌన్ ప్లానింగ్ ఉన్నతాధికారి నగరంలో జరుగుతున్న అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోకుండా ఉదాసీనత వ్యక్తం చేస్తూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు తలెత్తేలా వ్యవహరిస్తున్న తీరును గర్హిస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) ప్రతినిధులు సోమవారం ఆ అధికారి దిష్టిబొమ్మ దగ్ధానికి సిద్ధపడుతున్న సమయంలో పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య మాట్లాడుతూ రామగుండం కార్పొరేషన్ పరిధిలోని కాశిపల్లి లో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నప్పటికీ ఫిర్యాదులు వచ్చిన అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. హెూటల్ శ్రీమయి లగ్జరీ వెనకాల నూతన భవనాన్ని తొలగించాలని జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారుల్లో ఎలాంటి చరణం లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని అన్నారు. నగరంలో జరిగే అక్రమ నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్ అధికారులు అండగా ఉంటున్నారా అనే అనుమానాలు వెలువడుతున్నాయని, కొంతమంది బిల్డర్లు నిబంధనలకు పూర్తిగా తిలోదకాలు ఇచ్చి అక్రమ నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ అధికారుల్లో కనీస స్పందన లేకపోవడం చూస్తుంటే అసలు అధికార యంత్రం పనిచేస్తుందా అని ప్రశ్నించారు. పర్మిషన్లు తీసుకునే సమయంలో నిబంధనలు కేవలం పేపర్లకు మాత్రమే పరిమితం చేస్తూ బిల్డర్లు ఇష్టం వచ్చినట్టుగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని వెంటనే ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని అక్రమ నిర్మాణాలను తొలగించాలని సూర్య డిమాండ్ చేశారు. కాశిపల్లి లో ఉన్న హెూటల్ వెనకాల బహిరంగంగా ఒక పెద్ద భవనం నిర్మిస్తున్నప్పటికీ అధికారులు చూస్తూ ఉంటున్నారని, గ్రౌండ్ ఫ్లోర్ అనుమతితో అక్రమంగా సెల్లార్ నిర్మించడం జరిగిందని, అసలు అక్కడ అనుమతులు ఏలా వచ్చాయో అర్థం కాకుండా ఉందని అన్నారు. నూతన మున్సిపల్ చట్టం 2019 సెక్షన్ 174(5), 178(1), 181(2) ప్రకారం ఈ అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణాలతో నగరపాలక సంస్థ ఆదాయానికి గండిపడడమే కాకుండా, బిల్డర్లు అక్రమంగా నిర్మించే ఇండ్ల ద్వారా భవిష్యత్తులో అవి కొనుగోలు చేసే సామాన్య ప్రజలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉన్న దృష్ట్యా అధికార యంత్రాంగం ఇప్పటికైనా అక్రమ కట్టడాల విషయంలో స్పందించాలని సూర్య కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆరేపల్లి మానస్ కుమార్, నగర కార్యదర్శి ఆశాల నవీన్ నాయకులు రాణవేణి సుధీర్, వినయ్, పోతరాజు నాగరాజు, నాగరాజు, నరేష్, సాయి పాల్గొన్నారు.

## మండల ఏర్పాటుకై కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి మండల పరిధిలోని రాఘనేడు గ్రామాన్ని రూరల్ మండలంగా ప్రకటించాలని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టరుకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం రాజేశ్వరరావు మాట్లాడుతూ, చిన్న జిల్లాల ఏర్పాటులో భాగంగా పెద్దపల్లి మండల కేంద్రాన్ని జిల్లాగా మార్చారని తెలిపిన ఆయన రూరల్ మండలాన్ని రాజకీయ కారణాల వల్ల ఏర్పాటు చేయలేదన్నారు. మళ్ళీ కొత్త మండలాల అంశం తెరమీదకు రావడాన్ని స్వాగతించిన ఆయన మండల కేంద్రానికి ఉండవలసిన అన్ని అర్హతలు రాఘనేడు గ్రామానికి ఉన్నాయన్నారు. 13గ్రామ పంచాయతిలకు సమాన దూరంలో ఉండటంతో పాటు కేంద్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేయదలిచిన ఎయిర్ పోర్టుల జాబితాలో రాఘనేడు పేరు ఉండటం గమనించాలని కలెక్టరుకు వివరించారు. రాఘనేడును రూరల్ మండలంగా ప్రకటించని పక్షంలో ఉద్యమాలకు పిలుపునిస్తామని రాజేశ్వరరావు స్పష్టం చేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు బుర్ర అంజయ్య, మల్కా కుమారస్వామి, మామిడిపల్లి బాపయ్య, పిప్పళ్ళ శ్రీనివాస్, గుమ్మడి విజయ్, సూత్రం పరమేష్, తాళ్ల లక్ష్మణ్, గుర్రాల లింగయ్య, చింతపండు మల్లయ్య, కట్ల కనకయ్య, చింతపండు శంకరయ్య, మల్కా మధు, మల్కా కొమురయ్య, రామోజీల చారి,ఇల్లందుల అంజిబాబు,వేల్పుల బాపు పాల్గొన్నారు.

## ఈ నెల 10న ముక్కోటి ఏకాదశి

### - ఆదివరాహస్వామి క్షేత్రంలో స్వామి వారి ఉత్తర ద్వారా దర్శనం

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల కేంద్రంలోని స్వయంభు పుణ్యక్షేత్రమైన ఆదివరాహ స్వామి క్షేత్రంలో ఈనెల 10న ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకొని ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శనార్థం భక్తులు చేసుకున్నందుకు ఆలయ కార్యనిర్వహణధికారి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. ఆదివరహా క్షేత్రంలోని కళ్యాణ మండపంలో ప్రత్యేకంగా ఉత్తర ద్వారం నుండి భక్తులు ప్రవేశించి సప్త ద్వారాల గుండా స్వామివారిని అమ్మవార్లను దర్శనం చేసుకునే విధంగా ఏర్పాట్లు చేయనున్నారు. పాల కడలిలో దేవత మూర్తుల ఉత్సవ విగ్రహాలను ఏర్పాటు చేసి స్వామివారి దర్శనం చేసుకునే విధంగా భక్తులకు సౌకర్యం కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు ముక్కోటి ఏకాదశి రోజున స్వామివారిని ఉత్తర ద్వారం ద్వారా దర్శనం చేసుకుని కోరిన కోర్కెలు కోరుకొని శుభప్రదం పొందగలరని ఆలయ కార్యనిర్వహణధికారి అధికారి కొసన కాంతరెడ్డి కోరారు.

## క్యాంటిన్‌లో టిఫిన్ చేసిన డైరెక్టర్(పా)

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-2 ఏరియా ఓసిపి-3 ప్రాజెక్ట్‌ను సింగరేణి సంస్థ డైరెక్టర్ (ప్రాజెక్ట్ & ప్లానింగ్, పా) జి.వెంకటేశ్వర్ రెడ్డి సందర్శించారు. వారు ముందుగా ఉదయం.7 గం.లకు ఓసీపీ- 3 కృషిభవన్ నందు క్యాంటిన్‌లో మొదటి షిఫ్ట్ ఉద్యోగులతో కలిసి టిఫిన్ చేశారు. క్యాంటిన్ పరిసరాలను పరిశీలించి, ఉద్యోగులతో మాట్లాడి క్యాంటిన్ నిర్వహణపై ఆరా తీశారు. తిను బండరాల నాణ్యతాలో రాజీ లేకుండా నాణ్యమైన టిఫిన్ ను ఉద్యోగులకు అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఓసీపీ-3 వ్యూ పాయింట్ ద్వారా పని స్థలాలను బొగ్గు ఉత్పత్తి, రవాణాను పరిశీలించారు. వార్షిక లక్ష్యాల సాధించడానికి 3 నెలల సమయం మాత్రమే ఉన్నందున గని నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రతతో సాధించాలని డైరెక్టర్ (పీ.పీ,పా) జి.వెంకటేశ్వర రెడ్డి అన్నారు.వారి వెంట వెంట ఆర్జీ-1 ఏరియా జనరల్ మేనేజర్ డీ. లలిత్ కుమార్, ఆర్జీ-2 అఫిషియేటింగ్ జీఎం & ప్రాజెక్ట్ అధికారి సుంకరి మధుసూధన్, ఏఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ శ్యామ్ సన్, ప్రాజెక్ట్ ఇంజినీర్ రాజాజీ, మేనేజర్ ఓసిపి-3 భరత్ కుమార్, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్ గని రక్షణ అధికారి పాపయ్య, గని సంక్షేమాధికారి రాజు, ఇతర అధికారులు, యూనియన్ నాయకులు తదితరులు ఉన్నారు.

## ముస్త్యాల గ్రామానికి సింగరేణి బోర్ మంజూర్ చేయించిన మంత్రి దుద్దిళ్ల

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం ముస్త్యాల గ్రామానికి సింగరేణి బోర్ మంజూరు చేశారు. పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు, తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య ఐటీ మంత్రి వర్యులు శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు నీటి సమస్య పై విన్నవించారు. మంత్రి ఆదేశాలతో ఆర్జీ-1 జీఎం డి. లలిత్ కుమార్ బోర్ మంజూరు చేసారు. జీఎంకు, సివిల్ ఆఫీసర్ వరాప్రసాద్‌కు, వసంత్ కుమార్‌కు, రవికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంటు కృష్ణా,గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి యాదగిరి, బిసి నాయకులు పోతరాజు, రాము, విజయ్, సదానందం, రామచందర్ రాజయ్య పాల్గొన్నారు.

## సాంఘిక శాస్త్ర ప్రతిభా పోటీల్లో రాష్ట్ర స్థాయికి షహెజాది జౌరిన్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

విద్యా శాఖ, గాంధీ గ్లోబల్ జ్ఞాన ప్రతిష్టాన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన సాంఘిక శాస్త్ర ప్రతిభా పోటీల్లో పట్టణంలోని ఉర్దూ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థిని షహెజాది జౌరిన్ రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యింది. ఇటీవల పట్టణంలోని అమర్ చంద్ కల్యాణ మండపంలో జరిగిన జిల్లా స్థాయి పోటీలకు జిల్లాలో ని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచిన జౌరిన్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యింది. కాగా ఈ నెల 21న హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు సిద్ధమవుతున్న జౌరిన్‌ను సోమవారం పాఠశాల ఆవరణలో ప్రదానోపాధ్యాయులు అరుణ, సోషల్ టీచర్ దూర్ దే హాన్‌లు ప్రశంసా పత్రం అందించి అభినందనలు తెలిపారు. కాగా జౌరిన్ గతంలో గణిత ప్రతిభ పాటవ పోటీల్లో గణిత టీచర్ అయేషా ప్రోత్సహంతో పాల్గొని జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలవడం గమనార్హం. ఈ సందర్భంగా పలువురు జౌరిన్ ను అభినందనలతో ముంచెత్తుతూ, భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించాలని, ప్రభుత్వ పాఠశాల పేరును ఇనుమడింప జేయాలని ఆకాంక్షించారు.

## నర్సరీలను పరిశీలించిన జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం నాగపల్లి, నవాబ్ పేట గ్రామాలలో పెద్దపల్లి జిల్లా గ్రామీణ అభి వృద్ధి అధికారి (డీ.ఆర్.డీ.ఓ) కాలిందిని సోమ వారం పర్యటించారు. ఈ రెండు గ్రామ పంచాయతీ పరిధిలోని నర్సరీలను పరిశీలించడం జరిగింది, సిబ్బందికి తగుసలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. రాబోయే వర్షాకాలంలో గ్రామాలలో పూల, పండ్ల మొక్కలు పంపిణీ చేసేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని ఆమె తెలిపారు. నర్సరీలలో ప్రతి మొక్కను కాపాడాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఎంపీడీపీఓ బద్రి, శైలజా రాణి, ఉపాధి ఏపీఓ రాసపల్లి లక్ష్మణ్, టీ.ఏలు లింగాల సుప్రియ, మల్క అఖిల, పంచాయతీ కార్యదర్శి స్వప్న, ఫీల్డ్ అసిస్టెంట్లు నగేష్, వనసేవక్‌లు పాల్గొన్నారు.

## శ్రీ పాద ప్రాజెక్ట్ పై కరప్రతం విడుదల

**సూర్య యైటింక్లైన్ కాలనీ**



శ్రీ పాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ త్వరలో జాతికి అంకితం చేసే అధికారికంగా ప్రకటన రాబోతున్న నేపధ్యంలో రాష్ట్ర ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఇరికి మహేష్ యువజన కాంగ్రెస్ ఓపాధ్యక్షుడు కరపత్రం విడుదల చేశారు శ్రీపాద ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్, సికింద్రాబాద్ నగరాలకు తాగునీరు 10 టీఎంసీలు, ఎన్ టి పి సి కి 6.5 టిఎంసిలు, సింగరేణి పవర్ ప్లాంట్‌కు ఒక్క టిఎంసి, రామగుండం కార్పొరేషన్‌కు త్రాగునీరు, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు రెండు లక్షల ఎకరాలకు సాగునీరు దశాబ్ద కాలంగా అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమాలో పట్టణ అధ్యక్షుడు గుండేటి రాజేష్, కోండగటు దేవస్థానం, డైరక్టర్ జె దామోదర్ రావు, కిషన్ నాయక్, కర్ర నవిన్, కుమార్ పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరమర్శ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన అంబాల వేణు అనారోగ్యంతో మరణించారు. సోమవారం విషయం తెలిసి రెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య వెళ్లి వేణు మృతి పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేసి నివాళులు అర్పించారు. తక్షణ సహాయం నిమిత్తం రూ.2,000 తండ్రి సమ్మయ్యకు అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. మాజీ సర్పంచ్ వెంట మాజీ సర్పంచ్ అడిగొప్పుల సత్యనారాయణ, మాజీ వార్డు మెంబర్లు ఒడ్డేపల్లి అరుణ, రాజు, అంబాల మధునయ్య, మల్లేష్, రాజేష్, సంపత్‌తో పాటు పలువురు గ్రామస్తులు ఉన్నారు.

# రామగుండం కమిషనరేట్ పరిధిలో చైనా మాంజా నిషేధం

## - చైనా మాంజా విక్రయించినా, వినియోగించిన చర్యలు తప్పవు
## - పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్

**సూర్య-గోదావరిఖని**

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలో చైనా మాంజపై నిషేధం విధించడం జరిగిందని, ప్రజలు ముఖ్యంగా యువత, విద్యార్థులు ఇట్టి విషయాన్ని గ్రహించాలని ఇక్కడి పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ కోరారు. ఎవరైనా చైనా మంజా అమ్మిన, దాని వలన ఎవరికైనా ప్రమాదం జరిగినా అట్టి వారిపై చట్ట పరిధిలో కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సంక్రాంతి సందర్భంగా చైనా మాంజ ఎక్కువగా విక్రయించే దుకాణాల పై తమ అధికారులు తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. నైలాన్, సింథటిక్ దారాలతో తయారు చేసే ఈ చైనా మాంజాలతో పర్యవరణానికి విపత్తుగా మారుతుందని తెలిపారు. జాతీయ హరిత ట్రిబ్యూనల్ ఆదేశాలను మేరకు రామగుండం పోలీస్ కమీషనరేట్ లో చైనా మాంజ వల్ల ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా చైనా మాంజా విక్రయాలు,



వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, చైనా మాంజను ఉపయోగించి గాలి పటాలు ఎగుర వేసే క్రమంలో ఎన్నో పక్షులు, సాధారణ ప్రజలు కూడా ప్రమాదానికి గురైన సందర్భాలు ఉన్నా యని తెలిపారు. అంతే కాకుండా గాలిపటాలు ఎగురవేసే వ్యక్తులు కూడ ప్రమాదానికి గురైన సందర్భాలు అనేకం ఉన్నాయని, ఈ నేపథ్యంలో చైనా మంజా నిషేధించడం జరిగిందని సీపీ చెప్పుకొచ్చారు. చైనా మాంజాపై రాష్ట్ర ప్రభుత్వం నిషేధం విధించిందని, పర్యావరణ పరిరక్షణ చట్టం 1986 ప్రకారం ఆ మాంజా అమ్మినా, కొనుగోలు చేసినా నేరమని, చైనా మాంజాను అమ్మితే ఏడేళ్ల జైలు, రూ.10 వేల జరిమానా కూడా ఉంటుందని తెలిపారు. కమిషనరేట్ పరిధిలో అన్ని ప్రాంతాల్లో చ్కెనా మాంజా విక్రయాలు జరగకుండా తగు చర్యలు తీసుకొవడం జరుగుతొందని ప్రధానంగా ప్రజలు సైతం చ్కెనా మాంజా వినియోగించకుండా ఎవరికి హాని కలగని సాధారణ దారంతో గాలిపటాలను ఎగురవేసుకోవాలని సూచించారు.ఎవరైనా చైనా మాంజా విక్రయిస్తున్న, వినియోగిస్తున్న డయల్ 100 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలి పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ప్రజలకు తెలిపారు.

## హెూంగార్డుల సమస్యలను పరిష్కరించండి

**సూర్య, హుజురాబాద్**

హెూంగార్డు ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ బిసి, ఎస్సి, ఎస్టి, మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ పోలీసులతో సమానంగా విధి నిర్వహణ చేస్తున్న హెూంగార్డు లకు కూడా బదిలీలు చేయాలని, వారు కోరుకున్న ప్రాంతానికి బదిలీ చేయండని, అనారోగ్యాలకు గురి అవుతున్న హెూంగార్డు సోదర, సోదరీలు వారి యొక్క సమస్యలను రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి పోలీస్ శాఖ అధికారుల దృష్టికి తీసుకొని వచ్చినచో వారి యొక్క సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని సీఎంకు, డిజిపికి, పోలీస్ అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## బిసి యువజన సంఘం వీర్నపల్లి మండల కమిటీ నియామకం

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో జాతీయ బిసి యువ జన సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్య క్షులు దండు వినోద్ వీర్నపల్లి మండల కమిటీని నియమిస్తూ ప్రకటన సోమవారం విడుదల చేశారు. వీర్నపల్లి మండలం గౌరవ అధ్యక్షులుగా మండల కేంద్రా నికి చెందిన పర్మల మల్లేశం, అధ్యక్షులుగా మధ్యమల్ల గ్రామానికి చెందిన దయ్యాల అంజయ్య, ఉపాధ్యక్షులుగా జోగిని పెల్లి మల్లేశం, ప్రధాన కార్యద ర్శిగా చింతలతానం శ్రీనివాస్, కార్యదర్శిగా సుతారి దేవరాజ్, సహాయ కార్యదర్శిగా గౌడుగు సంజీవ్‌నీ నియమించారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళపల్లి గౌరవ అధ్యక్షులు ఎగుర్ల ప్రశాంత్ మరియు వేములవాడ రూరల్ మండలం ఉపాధ్యక్షులు వంగ మహేందర్ పాల్గొన్నారు.

## వీర్నపల్లిలో టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో విద్యాశాఖ అధికారి తుమ్మ శ్రీనివాస్ చే (టీఎస్ యుటిఎఫ్) తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ క్యాలెండర్ సోమవారం ఆవిష్కరణ వీర్నపల్లిలో జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి తిరుపతి జాదవ్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని, ఇంకా విడుదల కానీ స్కావెంజర్ల గౌరవ వేతన బడ్జెట్ను త్వరగా విడుదల చేసి హెచ్ఎంల అకౌంట్లో జమ అయ్యేలా చూడాలని, పెండింగ్ బిల్లులను త్వరగా మంజూరు చేయాలని, పెండింగ్లో ఉన్న మూడు డి ఏ లను ప్రకటించి పెరిగిన ధరలకు అనుగుణంగా ఉపాధ్యాయుల వేతన సవరణ చేయాలని, కేజీబీవీ సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యల్ని పరిష్కరించాలని, దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షప్రధానకార్యదర్శులు రాజశేఖర్,శేఖర్ ఉపాధ్యక్షులు రవి, మండల కార్యదర్శులు మనోజ్, మునిందర్, ఉపాధ్యాయులు తుకారాం, శ్రీనివాస్, రమాదేవి, రమేష్, చామంతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా "సూర్య " ముందడుగు ఎంఎవొ జ్యోతి

**- సూర్య దిన పత్రిక క్యాలండర్‌ను ఆవిష్కరించిన ఎంఎవొ జ్యోతి**

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రములోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండల వ్యవసాయ శాఖ అధికారిణి పర్లపల్లి జ్యోతి సూర్య దిన పత్రిక 2025 క్యాలం డర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎంఎవొ జ్యోతి మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా సూర్య దిన పత్రిక తన వారస త్వాన్ని కొనసాగిస్తూ ముందుకు సాగుతుంది అని దానిని కొనసాగించాలని మండలంలోని ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటు సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేస్తుంది అని తెలిపారు. భవిష్యత్‌లో కూడా ఈ విదంగానే కొనసాగిస్తూ ముందుకు సాగాలని కోరారు. సమాజం అభివృద్ధి సాధించడం లో పాత్రికేయుల పాత్ర చాలా గొప్పది అని గుర్తు చేశారు.పాత్రికేయులు అభివృద్ధిలొ భాగస్వామ్యం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఈవొ రాజేష్, సూర్య దిన పత్రిక చొప్పదండి నియోజక వర్గం ఆర్సి ఇన్చార్జి ఆకుల వెంకటేశం, పాత్రికేయులు మహిపాల్ పాల్గొన్నారు.

## రైతులకు 15000 రైతు భరోసా అమలు చేయాలి

**- బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య డిమాండ్**

**సూర్య బోయినపల్లి**



మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తెర పాక కొండయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర బిఆర్ఎస్ పిలుపుమేరకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ బోయినపల్లి మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కొండయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందని రైతులకు రెండు లక్షల రుణమాఫీ అని పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ చేయలేదని గత ఏడాది పంట రైతు భరోసా అంది ఇవ్వలేదని వాన కాలం పంటకు 15వేల రైతు భరోసా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన 10000 రైతుబంధు ను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత 15000 రూపాయలు ఇస్తామని ఇప్పటివరకు ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలు చేసి గద్దెనెక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులలో నిందితుడికి జైలు శిక్ష

**సూర్య వేములవాడ**



రెండు దొంగతనం కేసులలో ఒక కేసులో నిందుతునికి 2 సంవత్సరంల జైలు శిక్ష, 2000 రూపాయల జరిమానా, ఇంకో కేసులో 02 నెలల జైలు శిక్ష 1000 రూపాయలు జరిమానా విధిస్తూ వేములవాడ ప్రథమశ్రేణి న్యాయమూర్తి జ్యోతిర్మయి సోమవారం తీర్పు వెల్లడించినట్లు వేములవాడ పట్టణ ఇన్స్పెక్టర్ వీర ప్రసాద్ తెలిపారు.ఈ మేరకు పట్టణ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ గుర్రవానిపల్లి గ్రామంలోకి చెందిన మేకల లక్ష్మి అనే మహిళ, నిజామాబాద్ చెందిన చెవుల సంపూర్ణ యొక్క బంగారు పుస్తెల తాళ్లు దొంగతనంనకు పాల్పడిన వడ్డేపల్లి ఎరుకల సత్యం ఊటూరు మానకొండూరు మండలంకు రెండు కేసులలో వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, కేసులు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కి తరలించడం జరిగిందన్నారు. విచారణ అనంతరం విచారణ అధికారి ప్రవీణ్ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా కోర్టు కానిస్టేబుల్ సురేష్ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టారు.ప్రాసిక్యూషన్ తరుపున పి విక్రాంత్ కేసు వాదించగా పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి జ్యోతిర్మయి నేరస్తులకు ఒక కేసులో 2 సంవత్సరంల కారాగార జైలు శిక్ష మరియు 2000, రెండవ కేసులో 2నెలల కారాగార జైలు శిక్షతో పాటు 1000 రూపాయలు జరిమానా విదించడం జరిగిందని పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు.

## మిత్రుని కుటుంబానికి రూ.40 వేల ఆర్థిక సహాయం

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం పన్నూరు గ్రామానికి చెందిన గొల్లపల్లి మధు ఇటీవల మృతి చెందగా తోటి మిత్రులు రూ.40 వేల ఆర్థిక సహాయంను సోమవారం ఆయన కుటుంబానికి అందించారు. మధుది నిరుపేద కుటుంబం, వారి భార్య తిరుపమ్మ చెవిటి,ముగా అయినప్పటికీ కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తుంది. భర్త చనిపోయిన తర్వాత వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న గొల్లపల్లిమధు మిత్రులు ఎంపటి శశి కుమార్ ఆధ్వర్యంలో ఓసీపీ-2 రిలే-ఎ కార్మికులు, పన్నూరు గ్రామ కుమ్మరి కుల సంఘం, వారి కుల బంధువుల సహకారంతో రూ. 40000/-లను జమ చేసి తిరుపమ్మకు అందించారు. మా మిత్రుడు గొల్లపల్లి మధు భౌతికంగా దూరం అయిన మానసికంగా ఎపుడు మా మదిలో ఉంటాడు అని,మిత్రుడి కుటుంబానికి మా యొక్క సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఒర్రె సదయ్య, మర్రి సంతోష్, భాస్కరరావు, రవిశంకర్, సదానందం, బర్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి ఏరియాలో డైరెక్టర్ పర్యటన

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి డైరెక్టర్ జీ. వెంకటేశ్వర రెడ్డి (డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) బెల్లంపల్లి ఏరియాలో సోమవారం పర్యటించారు. ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్‌తో కలిసి ఖైరగుర ఓసీపీకి చేరుకొని ప్రాజెక్ట్ అధికారి కార్యాలయంలో ఉత్పత్తి వివరాలను తెలుసుకున్నారు. గనిలోకి వెళ్లి పని స్థలాలు పరిశీలించారు. వెస్ట్ వ్యూ పాయింట్ నుండి ఖైరిగుర ఓసీపీ పని స్థలాలు వీక్షించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలపై అధికారులు సిబ్బందికి మార్గ నిర్దేశం చేశారు.మార్చి 31 లోగా ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించాలని అన్నారు. బెల్లంపల్లి ఏరియా గోలేటి లోని శ్రీ భీమన్న మైదానం లో ఏర్పాటు చేసిన ఓపెన్ వ్యాయామశాలను వెంకటేశ్వరరెడ్డి (డైరెక్టర్ ప్లానింగ్ అండ్ (ప్రాజెక్ట్స్) సందర్శించారు. వృధా సామాగ్రి తో పరికరాలు ఏర్పాటు చేయడాన్ని చూసి జీఎం మునిగంటి శ్రీనివాస్, ఈ.పీ ఆపరేటర్ మురహరిరావును అభినందించారు. మైదానం లో ఏర్పాట్లు బాగున్నాయని ప్రసంశించారు.ఉద్యోగులు, గ్రామస్థులు జిమ్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా సెక్యూరిటీ అధికారి ఎన్. ఉమాకాంత్, ఏరియా సర్వే అధికారి చంద్రశేకర్, ప్రాజెక్ట్ ఇంజినీర్ వీరన్న, మేనేజర్ జె శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు నాయకుల ముందస్తు అరెస్టు

**సూర్య, హుజురాబాద్**



కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అంబేద్కర్ ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మాల మహానాడు ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో సోమవారం హుజురాబాద్‌లో మాల మహానాడు నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు సొల్లు బాబు, రాష్ట్ర నాయకులు పసుల స్వామి, జిల్లా నాయకులు తొగరు స్వామి, మండల నాయకులు తొగరు సంపత్, డివిజన్ నాయకులు నీరటి రమేష్ తదితరులు ఉన్నారు.

# నేషనల్ గ్రీన్ కార్ప్స్ కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జిలాల్లోని ఎంపిక చేయబడిన 50 పాఠశాలల విద్యార్థులకు సైన్స్ ఉపాధ్యాయులకు నేషనల్ గ్రీన్ కార్ప్స్ (NGC)కార్యక్రమాలపై వాణి నికేతన్ పాఠశాలలో వ్యర్థం నుండి అర్థం (Best from Waste)అనే అంశంపై ఒకరోజు వ్యర్థాల ద్వారా తయారు చేసిన వివిధ ఆర్టికల్స్ ప్రదర్శన కార్యక్రమం జరిగింది. వ్యర్థం నుండి అర్థం (Best from Waste) నిర్వహించడం జరిగింది. జిల్లా విద్యాధికారి వి.జనార్ధన రావు మాట్లాడుతూ నిత్యజీవితంలో మన ఇంటిలో, పరిసరాల్లో వెలువడుతున్న వ్యర్థాలను ఎలా






Reduce Reuse Recover, Recycle చేసి ఈ వ్యర్థాలు నుండి ఎలా సంపదను సృష్టించాలనే దానిపై దృష్టి సారించాలి అనే తెలిపారు. ఈ వ్యర్థాల ద్వారా సృజనాత్మకతతో అందమైన వస్తువులను తయారు చేసి ఎలా మార్కెటింగ్ చేయాలి ఎలా డబ్బులు సంపాదించాలి. మన గృహఅవసరాలకు తిరిగి ఎలా వాడుకోవాలి అనే దానిపై మీరంతా పనిచేసే ఈ ప్రకృతిలోని వ్యర్థాలను తగ్గించే దిశగా మీరంతా వెళ్లారని ఆశిస్తున్నానని అన్నారు. రోజు వెలువబడే వ్యర్థాల నిర్వహణ గనుక చేయకపోతే నిత్యం వెలబడే చెత్తతో పరిసరాలన్నీ కలుషితం అయ్యే అవకాశం ఉంది. కాబట్టి ఇలాంటి విషయాల పైన బాగా అవగాహన చే సుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాబోయే తరాల వారుకూడా ప్రకృతి సంపదను మనలాగా అనుభవించాలంటే వ్యర్థాలు లేని పరిసరాలను చూడాలని అన్నారు, జిల్లా సైన్స్ అధికారి చాడా జైపాల్ రెడ్డి, జిల్లా అకాడమిక్ కో ఆర్డినేటర్ కె అశోక్ రెడ్డి, డిసిబి సెక్రెటరీ స్వదేశ్ కుమార్, జిల్లా ప్లానింగ్ కోఆర్డినేటర్ ఎం శ్రీనివాస్, జిల్లా NGC కోఆర్డినేటర్ విద్యాసాగర్, హెచ్ఎం భగవంత్ అయ్యా, వానినికేతన్ ప్రిన్సిపాల్ కోట లక్ష్మారెడ్డి, రిసోర్స్ పర్సన్ వంతడుపు ఆంజనేయులు, భువన్ చందర్, 50 మంది ఉపాధ్యాయులు, 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మొదటి బహుమతి 3000/-, జడ్.పి.హెచ్ఎస్ జమ్మికుంట, రెండవ బహుమతి 2000/- కేజీబీవీ తిమ్మాపూర్, మూడవ బహుమతి జడ్.పి.హెచ్ ఎస్ కొత్తపల్లి 1000/- నగదు బహుమతి చేయనైనది.

# శ్రీ సరస్వతి శిశు మందిర్ 1981 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**సూర్య కరీంనగర్ టౌన్**

శిశు నుండి టెన్త్ క్లాస్ పూర్తి చేసుకున్న శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా కలిశారు. ఎక్కడెక్కడో విదేశాల్లో వేరే రాష్ట్రాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు అందరూ 44 ఏళ్ల సుదీర్ఘ కాలం తర్వాత ఇప్పుడు తాము చదువుకున్న పాఠశాలకు వచ్చి, చిన్నప్పటి ఎన్నో అనుభూతులు, జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ పాఠశాల మొత్తం తిరుగుతూ క్లాస్ రూముల్లో కూర్చుని కాసేపు ఉద్వేగానికి లోనయ్యారు. ఉపాధ్యాయులను తోటి సహచర విద్యార్థిని విద్యార్థులను గుర్తు చేసుకుంటూ చాలా ఆనందానికి లోనయ్యారు. కాసేపు ఆటపాటలతో చిన్ననాటి చిలిపి పనులను గుర్తు చేసుకున్నారు. ఆ



తర్వాత శ్రీపురం కాలనీ లోని పూర్వ విద్యార్థి ఇంజనీర్ కోల అన్నారెడ్డి నివాసానికి వెళ్లి అక్కడ అందరూ కలిసి చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ సంతోషంలో తెలియాడారు. ఈ ఆత్మీయ సమ్మేళనానికి హైకోర్టు జడ్జి ఈ.వి. వేణుగోపాల్ విచ్చేసి మాట్లాడుతూ 44 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులందరూ చిన్నప్పుడు చదువుకున్న పోటికి వచ్చి కలుసుకోవడం ఎంతో సంతోషమైన విషయమని అన్నారు. ఇలాగే విద్యార్థులందరూ స్నేహపూర్వక ధోరణితో చిరకాలం కలిసి ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం భోజనాలు ముగించుకొని సాయంత్రం వేళ అందరు వీడ్కోలు చెప్పుకొని వారి వారి ఊర్లకు తిరుగు ప్రయాణమయ్యారు. ఈ కార్యక్రమంలో కోల అన్నా రెడ్డి, గౌరిశెట్టి రమేష్, బొల్లం మధు, చాడ శ్రీనివాస్, దేవళ్ళ శ్రీధర్, జనగామ జగత్పాలరావు, సాగి వెంకటరమణారావు, గామినేని రామలింగం, వైద్య దయాసాగర్, గట్టు రవీందర్, కొండపల్లి శ్రవణ్ కుమార్, ప్రకాష్ రావు, పురుమ కృష్ణారెడ్డి, కామారపు చెన్నప్ప, బద్దం రమేష్, రంగు మహేందర్, సి హెచ్ నగేష్ రెడ్డి, కె.భగవాన్ రెడ్డి, ప్రేమ్ కుమార్ ముందడ, కమల్ కిషోర్ కర్వా, కాచం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పారమిత హెరిటేజ్ పాఠశాలకు
# సి.బి.ఎస్.ఇ బోర్డు నుండి అరుదైన గౌరవం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సి.బి.ఎస్.ఇ) బోర్డు ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే "ఆర్యభట్ట గణిత ఛాలెంజ్" పోటీలలో భారతదేశ వ్యాప్తంగా 5 లక్షలకు పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో భాగంగా పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన కనబరిచినందుకు గాను సి.బి.ఎస్.ఇ బోర్డు పారమిత హెరిటేజ్ పాఠశాలకు "గణితశాస్త్ర ప్రమోషనల్ స్కూల్"గా ప్రకటిస్తూ మెరిట్ సర్టిఫికేట్ ను అందించారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ తెలిపారు. పాఠశాలకు సి.బి.ఎస్.ఇ బోర్డు నుండి ఇలాంటి గౌరవం వరుసగా రెండోసారి కావడం విశేషం. ఈ ఘనత దక్కడం ఎంతో గర్వ కారణమని, ఈ ఘనత సాధించడానికి కృషిచేసిన విద్యార్థులను, ఉపాధ్యాయులను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా.ఇ.ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాలకు ఇలాంటి గౌరవం లభించడం పట్ల డైరెక్టర్స్ రశ్మిత, అనుకర్ రావు, ప్రసూన, వినోదరావు, వి.యు.ఎమ్ ప్రసాద్, టి.యస్.వి.రమణ, హన్మంతరావు, గోపికృష్ణ, సమన్వయకర్తలు నాగరాజు, రాము, గైడ్ టీచర్ ఇ.సంపత్, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

# మైక్రో ఫైనాన్స్‌లో చోరీ

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ బస్ డిపో క్రాస్ రోడ్ వద్ద గల మైక్రో ఫైనాన్స్‌లో ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు పోలీసులు తెలిపారు. సోమవారం ఫైనాన్స్ ఉద్యోగులు కార్యాలయం వద్దకు రాగా తాళం పగలగొట్టి ఉండడంతో పోలీసులకు సమాచారం అందించారు. మైక్రో ఫైనాన్స్‌లోని లాప్ టాప్ తో పాటు రెండు వేల నగదును చోరీ చేసినట్లు కార్యాలయ మేనేజర్ రాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హుజురాబాద్ టౌన్ సిఐ సిహెచ్ తిరుమల్ గౌడ్ తెలిపారు.

# ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



గత పది సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న పంచాయతీరాజ్ కారుణ్య నియామకాలు ఎట్టకేలకు మోక్షం లభించింది. శనివారం జరిగిన క్యాబినెట్ సమావేశం లో పంచాయతీరాజ్ కారుణ్య నియామకాలకు ఆమోదం పొందడం జరిగింది. దీనికి ఆమోదం పొందడానికి, కారుణ్య నియామకాల కుటుంబాల్లో వెలుగులు నింపిన గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి కేబినెట్ ఆమోదానికి కీలకపాత్ర పోషించిన పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు సీతక్కకి, జిల్లా మంత్రులు అయిన పొన్నం ప్రభాకర్ కి, దుద్దిల్ల శ్రీధర్ బాబుకి టీఎన్జీవో కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో కారుణ్య నియామక అభ్యర్థులు పాలాభిషేకం చేయడం జరిగింది. దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఫైల్ ఆమోదం పొందడంతో అభ్యర్థులు హర్షం వ్యక్తం చేశారు స్వీట్లు పంపిణీ చేస్తూ వారి ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దారం శ్రీనివాస్ రెడ్డి, సంఘం లక్ష్మణ్ రావు, నగర అధ్యక్షులు భరద్వాజ్, అభ్యర్థులు రాహుల్ రెడ్డి, భాగ్య, రఘురాం రెడ్డి, ఆదిత్య, సతీష్, అజిత్, నచికేత రెడ్డి, శ్రీరామ్, సౌజన్య, సీమ, షాహెబ్బాజ్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల సంఘం 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కలెక్టర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లా పెన్షనర్ల సంఘం అధ్యక్షులు పెండ్యాల కేశవరెడ్డి అధ్యక్షతన సమావేశమై జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని కలిసి పెన్షనర్ల సంఘం 2025 క్యాలెండర్‌ను వారి చేతుల మీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పెన్షనర్ల రాష్ట్ర అధ్యక్షులు గాజుల నరసయ్య, టీఎన్జీవోల జిల్లా సంఘం అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి లక్ష్మణరావు, పెన్షన్ల జిల్లా సంఘం కార్యదర్శి ఎలదాసరి లింగయ్య, కోశాధికారి నాగుల రాజారామ్, ఉపాధ్యక్షులు కనపర్తి నరసింహా చారి, మక్సూద్ మిర్జా, విశ్వనాథం, జాయింట్ సెక్రటరీ బి మల్లయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ కనపర్తి



సుధాకర్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు ఎస్ అంజయ్య, ఎం రాజయ్య, బి. అంజయ్య, జి దయాకర్, పి చంద్రయ్య, ఎం నరసయ్య, జి శంకరయ్య, కేర్ రామ బ్రహ్మచారి, జి వెంకటస్వామి పాల్గొన్నారు.

## ఎలగందల్ గ్రామాన్ని మండలంగా
# ప్రకటించాలని కలెక్టర్‌కి వినతిపత్రం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ఎలగందల్ మండల సాధన సమితి ఆధ్వర్యంలో ఎలగందల్ గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని కోరుతూ ప్రజావాణిలో కరీంనగర్ కలెక్టర్‌కి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మండలానికి కావాల్సిన అన్ని అర్హతలు, ప్రభుత్వ స్థలాలు, రవాణా సౌకర్యాలు ఉండడంతో పాటు ఒకప్పటి జిల్లాగా ఉన్నటువంటి ఎలగందల్ గ్రామంలో అద్భుతమైన ఖిల్లా, దోమినార్ లతో పాటు ఎన్నో చారిత్రక ప్రదేశాలు ఉన్నాయని కలెక్టర్కి వివరించడం జరిగింది. కలెక్టర్ సానుకూలంగా స్పందించి ఎంక్వైరీ చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేస్తానని హామీ ఇస్తూ వెంటనే ఎంక్వైరీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎలగందల్ గ్రామ మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, బీజేపీ, బీఆరెస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అక్కా చెల్లెళ్ళను అభినందించిన ఎమ్మెల్యే

**సూర్య, చొప్పదండి**



ఒకే కుటుంబానికి చెందిన రెండు విభిన్న రంగాల్లో రాణిస్తున్నారు. వీరిని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సోమవారం సత్కరించారు. భూపాలపట్నం గామానికి చెందిన మడిపల్లి జ్యోష్న-సంజీవ్ కుమారైలు మడిపల్లి సహస్ర గోవాలో ఇటీవల జరిగిన రోప్ స్కిప్పింగ్ ఐఆర్ ఎస్ఎఫ్ నేషనల్ చాంపియన్ షిప్ 2024 పథకం సాధించింది. అలాగే మడిపల్లి హార్సిత హైదరాబాద్‌లో జరిగిన ఐఐఎంయుఎన్ ప్రస్తుత వ్యవహారాలు, రాజకీయ చర్చలలో పాల్గొని బెస్ట్ డెలిగేట్ అవార్డు సాధించింది. భూపాలపట్నం గ్రామంతో పాటు చొప్పదండి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకొచ్చిన సహస్ర, హార్సితలను సోమవారం డా.మేడిపల్లి సత్యం శాలువతో సత్కరించి అభినందించారు. భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థానాలు అధిరోహించాలని ఆశీస్సులు అందచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మునిగాల చందు గౌడ్ పాల్గొన్నారు.

# పాఠశాలపై చర్య తీసుకోవాలి

**సూర్య, హుజురాబాద్**

వచ్చే విద్యా సంవత్సరానికి ముందస్తుగా అడ్మిషన్లు తీసుకుంటున్న హుజురాబాద్ పట్టణంలోని ఓ ప్రైవేటు పాఠశాల పై చర్య తీసుకోవాలని హుజురాబాద్ ఎంఈఓ శ్రీనివాస్ కు బిసి ఆజాది స్టూడెంట్ రాష్ట్ర అధ్యక్షులు పంజాల రేవంత్ ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆల్ఫోర్స్ స్కూల్ వారు వచ్చే విద్యా సంవత్సరానికి కూడా అడ్మిషన్లు తీసుకోవడం సరికాదని, నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ముందస్తు అడ్మిషన్లకు పట్టణంలో ఏర్పాటు చేసిన హోర్డింగులను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్, అభిషేక్, అజయ్, సాయి గణేష్‌లు పాల్గొన్నారు.

# టీఎన్జీవోల.... చలో హైదరాబాద్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



టీఎన్జీవో కేంద్ర సంఘం డైరీ క్యాలెండర్ 2025 ఆవిష్కరణ కొరకు కరీంనగర్ జిల్లా టీఎన్జీవోల సంఘం అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్ సుమారుగా 150 మందితో టీఎన్జీవోల సంఘం నాయకులు, ఉద్యోగులు బయలుదేరినారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి సంగెం లక్ష్మణ్ రావు కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహా స్వామి, రాగి శ్రీనివాస్, సర్దార్ హర్మీందర్ సింగ్, అసోసియేట్ అధ్యక్షులు ఒంటెల రవీందర్ రెడ్డి, కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, టౌన్ అధ్యక్షులు మారుపాక రాజేష్, భరద్వాజ్, నాయకులు పోలు కిషన్ ప్రసాద్ రెడ్డి, సునీత, సబిత, శైలజ, విజయలక్ష్మి, మల్లా రాజేశ్వర రావు, అరవెల్లి రాజేశ్వరరావు, కొండయ్య కరుణాకర్, లవ కుమార్, కమలాకర్, అజ్గర్, పాండురంగ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక ఎన్నికల్లో విజయం సాధించాలి

**- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య, చొప్పదండి**

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరంలోనే ఎన్నో ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు.ప్రభుత్వ పథకాలను కార్యకర్తలు, నాయకులు కలిసి కట్టుగా ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.సోమవారం చొప్పదండి పట్టణంలోని ప్రయివేట్ ఫంక్షన్ హాల్లో మండల కాంగ్రెస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ఎమ్మెల్యేను భారీ బైక్ ర్యాలీతో కాంగ్రెస్ కార్యకర్తలు స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు తప్పకుండ గుర్తింపు లభిస్తుందన్నారు. గత ప్రభుత్వంలో ప్రతి పదవికి, పనికి ధరలు పెట్టి అమ్ముకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో



నిజాయితీ గా కష్ట పడ్డ కార్యకర్తలకు పదవులు ఇచ్చామని, ఇస్తామని తెలిపారు.అలాగే కార్యకర్తలకు భరోసా కల్పించే క్రమంలో 300 మందికి పైగా కార్యకర్తలకు 10 లక్షల రూపాయల ప్రమాద భీమా సౌకర్యం కల్పించిన భీమా పత్రాలను వారికి అందచేశారు. అనంతరం 22 మంది లబ్ధిదారులకు 22,02, 552 రూపాయల విలువ గల కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. పట్టణ ంలో తక్షణ సహాయ చర్యల కింద మంజూరైన 20 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.ఇందిరా మహిళా శక్తి పథకం కింద మంజూరు అయిన 4 లక్షల రూపాయల విలువగల డ్రై క్లీనింగ్ షాపును మహిళలతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబ సభ్యులను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి,మాజీ ఎంపీపీ గుర్రం భూమారెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నిజానపురం చందు,కౌన్సిలర్ లు పెరుమాళ్ళ మానస గంగయ్య గౌడ్, కొట్టె అశోక్,మహిళా అధ్యక్షురాలు గుంటి స్వప్న పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసీఆర్ రైతు బంధువు-రేవంత్ రాబంధు

**- బిఆర్ఎస్ నాయకులు - రైతు భరోసా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నిరసన**

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

కేసీఆర్ రైతు బంధువు-రేవంత్ రాబంధు అని బిఆర్ఎస్ నాయకులు విమర్శించారు.కరీంనగర్ లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ ఆదేశానుసారం బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో రైతులకు ఇస్తా అనే ఎగ్గొట్టిన రైతు భరోసా వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ చౌక్లో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు కాంగ్రెస్ తీరని ద్రోహం-కాంగ్రెస్ అంటేనే మోసం,రైతు భరోసాతో కాంగ్రెస్ నైజాం మరో మారు రుజువైంది-15 వేలు చెప్పి 12 వేలు ఇస్తామంటున్నారు.రైతులను దగా చేసిన రేవంత్ రెడ్డి-కాంగ్రెస్ నాయకులు ముక్కు నేలకు రాయాలి అని అన్నారు.మాట తప్పిన రాహుల్,రేవంత్ తో సహా అందరు తెలంగాణ రైతులకు క్షమాపణ చెప్పాలనీ డిమాండ్ చేశారు.హామీలన్నీ



బూటకమే-బాధ్యత లేని మంత్రులు చెప్పేవన్నీ కాకి లెక్కలే,మేము 10 వేలు ఇస్తే బిచ్చం అన్నారు-రాహుల్ తెలంగాణ వచ్చే దమ్ముందా అని ప్రశ్నించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై దుష్ప్రచారం చేస్తున్నారు-రెవెన్యూ మిగులు రాష్ట్రంతో అప్పగించాం. రైతు బంధు బకాయిల తో సహా ఎకరానికి 15 వేలు ఇచ్చే వరకు వదలము అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణ రావు, మేయర్ సునీల్ రావు,మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ రావు, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, కో ఆప్షన్ మెంబర్లు, కొత్తపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు, కరీంనగర్ రూరల్ మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి,నగర బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు షౌకత్, ప్రధాన కార్యదర్శి వాజిద్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ కార్యదర్శి గంగాధర చందు,బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ మైనార్టీ యూత్ అధ్యక్షులు నవాజ్, బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ఇన్చార్జులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేటీఆర్ చేస్తున్న అసత్య ఆరోపణలను ఇక సహించబోం

**- రేవంత్ రెడ్డి పాలన రామరాజ్యాన్ని తలపిస్తుంది - సుడా ద్వారా అభివృద్ధి పనులు విస్తృతంగా చేపడుతున్నాం**

**- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

కెటిఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై రాష్ట్ర ప్రభుత్వం పై అనవసర ఆరోపణలు అసత్య ప్రచారాలు చేస్తున్నాడని ఇక కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలు ఊరుకోరని సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హెచ్చరించారు. రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ పది సంవత్సరాలయినా చేయనోల్లు ఒకేసారి ఇరవైఒక్క వేల కోట్లు రుణమాఫీ చేసి ఇచ్చిన మాట ప్రకారం అయిదు వందలు బోనస్ ఇచ్చి రెండు పంటలకు కలిపి ఒకేసారి రైతు భరోసా ఇస్తుంటే ఓర్వలేక మాట్లాడుతున్న కెటిఆర్ ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉన్నప్పుడు వడగళ్ల వానకు నష్టపోయిన పంటలను పరిశీలించడానికి గంగాధర మండలం వచ్చి నష్ట పరిహారం ప్రకటించి ఒక్క రూపాయి కూడా ఇవ్వని ఇతనికి రైతుల గురించి మాట్లాడే అర్హత ఉందా అని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. ఫార్ములా ఈ రేసులో ఏవన్ ముద్దాయి గా ఉండి విచారణకు సహకరించకుండా పారిపోయాడని చట్టం తన



పని తాను చేసుకుంటూ వెళ్తుందని అన్నారు. రూపాయి నిధులు తేని బండి సంజయ్ కుమార్ కు రైతు భరోసా పై భరోసా లేదనడం సిగ్గుచేటని ప్రజలకు బండి సంజయ్ కుమార్ పై ఎటువంటి భరోసా లేకుండా అయ్యిందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ వాటా ఇవ్వడం వల్లే ఆగిపోయిన స్మార్ట్ సిటీ పనులు కొనసాగుతున్నాయి. మల్టీపర్పస్ పార్క్ పనులు గాని స్పోర్ట్స్ కాంప్లెక్స్ పనులు గాని ఇంటిగ్రేటెడ్ మార్కెట్ల పనులు గాని రాష్ట్ర ప్రభుత్వ వాటా కేంద్ర ప్రభుత్వ వాటా ఇవ్వడం వల్లే ఆగిపోయిన పనులు కొనసాగుతున్నాయని బిఆర్ఎస్ నాయకులు గత బిఆర్ఎస్ ప్రభుత్వం వల్లే ఇవన్నీ జరుగుతున్నట్టు భ్రమలు కల్పిస్తున్నారని నరేందర్ రెడ్డి అన్నారు.మానేర్ రివర్ ఫ్రంట్ పనులు కొనసాగుటకు రెండు వందల ముప్పై నాలుగు కోట్లు కాంట్రాక్టర్ తో ఒప్పందం కుదిరింది. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కొట్టుక పోయిన మానేర్ రివర్ ఫ్రంట్ చెక్ డ్యాంల నష్టపరిహారం కాంట్రాక్టర్ చెల్లించే విధంగా నివేదిక ప్రభుత్వానికి వెళ్లిందని త్వరలో కాంట్రాక్టర్ నుండి రికవరీ జరుగుతుందని నరేందర్ రెడ్డి అన్నారు. వేలం వేసి వదిలేసిన అంగారక టౌన్ షిప్ ను సుందరంగా తీర్చిదిద్దుతున్నాం,సుడా నిధులతో అభివృద్ధి చేపడుతున్నాం అని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ విలేఖరుల సమావేశంలో శ్రవణ్ నాయక్ కార్పొరేటర్ భూమాగౌడ్ నాయకులు ఆర్ష మల్లేశం, కాశెట్టి శ్రీనివాస్,మెండి చంద్రశేఖర్, గంట శ్రీనివాస్,ఆకుల నర్సయ్య, గుండాటి శ్రీనివాస్ రెడ్డి,జీడి రమేష్, జక్కుల మల్లేశం,కొట్టె ప్రభాకర్,వాడే వెంకట్ రెడ్డి, మేరాజ్, అశ్రఫ్,శేహెన్షా,పెద్దిగారి తిరుపతి, సుదర్శన్,ఎల్లారెడ్డి,హనీఫ్, మహమ్మద్ భారీ,ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డేతో బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



గ్రీవెన్స్ డే తో బాధితుల సమస్యలకు తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాల యంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది అర్జీదారు లతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబం ధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని, పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యా దగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారుని కి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు.బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి.

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**

**సూర్య, రాజన్న సిరిసిల్ల**



ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ అధికారులను ఆదేశించారు.జిల్లా సమీకృత కార్యాల యాల సముదాయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణికి126 దరఖాస్తులు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ, అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఆయా దరఖాస్తులు సకాలంలో పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నాటి ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు 58, సిరి సిల్ల మున్సిపల్ కమిషనర్ కు 11, ఎస్ డీ సీ కి 8, ఉపాధి కల్పన శాఖ కు 7, ఎంపీడీవో తంగళ్లపల్లికి 6, ఎంపీడీవో బోయినపల్లి, డీఆర్డీఓ, సెస్‌కు నాలుగు చొప్పున, విద్యాశాఖకు 3, జిల్లా పంచాయతీ అధికారి, డీఎస్ సీడీఓ, జిల్లా వ్యవసాయ అధికారి, ఎంపీడీవో ముస్తాబాద్ కు రెండు చొప్పున, మున్సిపల్ కమిషనర్ వేములవాడ, ఎస్పీ ఆఫీస్, మైన్స్, నీటి పారుదల శాఖ, ఎంపీడీవో కోనరావుపేట, రుద్రంగి, ఎల్లారెడ్డిపేట, ఎల్ డీఎం, జడ్పీ సీఈవో, డీసీఎస్ఓ, జిల్లా వైద్యాధికారి, డీపీఆర్ఈ, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్టైల్స్ ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి.ఈ కార్యక్రమంలో ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**- ప్రజావాణి ఫిర్యాదులు :42 - జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు ఎప్పటికప్పుడు పరిష్కార మార్గం చూపాలని జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ సంబంధిత అధికారు లను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్లు బి.ఎస్.లత, గౌతమ్ రెడ్డి లతో కలసి స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 42 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్, బి.ఎస్.లత, గౌతమ్ రెడ్డి, ఆర్డీవోలు మధు సుధను, జివాకర్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంతరావు, వివిధ జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఈవీ విప్లవాన్ని సిద్ధిపేటకు చేరువ చేసిన గ్రావ్టన్ మోటార్స్

## - కరీంనగర్‌లో కంపెనీ షోరూమ్ ప్రారంభం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




హైదరాబాద్‌కు చెందిన ఫుల్-స్టాక్ ఈవీ ద్విచక్ర వాహనాల తయారీ సంస్థ, సుస్థిర మొబిలిటీలో అగ్రగామి అయిన గ్రావ్టన్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ కరీంనగర్‌లో తన మొదటి కంపెనీ యాజ మాన్యంలోని అవుట్‌లెట్‌ను ప్రారంభించ డం ద్వారా ఒక చారిత్రాత్మక సందర్భాన్ని నమోదు చేసింది. ఈ మైలు రాయి గ్రావ్టన్ ప్రయాణాన్ని వేడుక చేసుకుటూనే భారతీయ ఈవీ రంగంలో భవిష్యత్ వృద్ధి, ఆవిష్కరణలకు పునాది వేసింది. ఈ షోరూమ్ ప్రారంభం కరీంనగర్‌లో చోటు చేసుకున్నప్పటికీ, సిద్ధిపేట ప్రాంతం కూడా గ్రావ్టన్ వృద్ధికి తోడ్పడే అపార శక్తిసామర్థ్యాలను కలిగిఉంది. సిద్ధిపేటకు చెందిన వినియోగదారులు గ్రావ్టన్ యొక్క నమ్మకమైన విక్రయానంతర సేవలను సులభంగా పొంద వచ్చు. సర్వీస్ సంబంధిత సమస్యలు 24 గంటల్లోగా పరిష్కరించబడుతాయి. ఈ బ్రాండ్ యొక్క కొనుగోలుదారు కేంద్రిత ధోరణిని ఇది ప్రతిబింబిస్తుంది. ఈ కార్యక్రమంలో గౌరవనీయ గంగుల కమలాకర్, ఎమ్మెల్యే, కరీంనగర్ నియోజకవర్గం, తెలంగాణ పాల్గొన్నారు. భారతదేశ భవిష్యత్ చలనశీలతను నడపడంలో సుస్థిర ఆవిష్కరణల ప్రాముఖ్యతను ఆయన ఈ సందర్భంగా అన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రావ్టన్ మోటార్స్ వ్యవస్థాపకులు, సీఈఓ పరశురామ్ పాకా తన చిన్ననాటి ఉపాధ్యాయునికి (ఈ ప్రాంతానికి చెందినవారు) మొదటి రిజిస్టర్డ్ గ్రావ్టన్ క్వాంటా ఈవీ మోటార్‌సైకిల్‌ను బహు కరించారు. ఈ కృతజ్ఞతాపూర్వక చర్య గ్రావ్టన్ ప్రధాన విలువలైన గౌరవం, సమాజంతో నిమగ్నత, అర్థవంతమైన అనుబంధాలకు నిబద్ధతను సూచిస్తుంది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో గ్రావ్టన్ మోటార్స్ వ్యవస్థాపకులు & సీఈవో పరశురామ్ పాక మాట్లాడుతూ, "కరీం నగర్‌లో మా మొదటి షోరూమ్ ప్రారంభించడం గ్రావ్టన్ మోటార్స్‌కు శుభపరిణామం అని అన్నారు. ఇది కేవలం వ్యాపార మైలురాయి కాదు, ఇది ఈ ప్రాంతానికి పెద్ద కలలు కనడానికి నన్ను ప్రేరేపించిన వ్యక్తులకు కృతజ్ఞతలు తెలియజేసుకోవడం అని అన్నారు. భారతదేశంలోని ప్రతి మూలకు ప్రపంచ స్థాయి ఎలక్ట్రిక్ మొబిలిటీ ఉత్పాదనలను తీసుకురావడానికి మేం కట్టుబడి ఉన్నాం" అని అన్నారు. గ్రావ్టన్ ప్రధాన ఉత్పాదన అయిన క్వాంటా తన రికార్డ్-బ్రేకింగ్ K2K ప్రయాణంతో ఇప్పటికే సంచలనాలను సృష్టించింది. ఇది కేవలం 6.5 రోజుల్లో 4,011.9 కి.మీ. ప్రయాణాన్ని పూర్తి చేసింది. క్వాంటా అనేది శక్తివంతమైన BLDC హబ్ మోటార్, అధునాతన LMFP బ్యాటరీ హై-స్ట్రెంగ్త్ రిబ్-కేజ్డ్ ఛాసిస్‌తో సహా అన్ని కీలక భాగాలను అంతర్గతంగా రూపొందించి, అభివృద్ధి చేసిన మొదటి 100% "మేడ్ ఇన్ ఇండియా" ఈవీ మోటార్‌సైకిల్. సంప్రదాయ పెట్రోల్-ఇంధన మోటార్‌సైకిళ్లతో పోలిస్తే, క్వాంటా తన యజమానులకు ఖర్చులను ఆదా చేస్తుంది. ఉదాహరణకు, క్వాంటాతో కేవలం రూ.20 నుంచి రూ.30 ఖర్చుతో కరీంనగర్ నుంచి హైదరాబాద్‌కు 150 కిలోమీటర్ల దూరం ప్రయాణించవచ్చు. క్వాంటా అనేది అధిక-పనితీరు గల వాహనం. ఇది శక్తివంతమైన BLDC హబ్ మోటార్‌తో పని చేస్తుంది. ఇది భారీ 170Nm టార్క్‌ను అందిస్తుంది. దీని 17" చక్రాలు 183 మిమీ అధిక గ్రౌండ్ క్లియరెన్స్ కారణంగా, క్వాంటా అన్ని రహదారి పరిస్థితులు, విభిన్న రకాల ప్రాంతాల్లో తేలికగా ప్రయాణించగలదు.

# "చెమట చుక్కలకు తర్ఫీదు" పథకాన్ని ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి భట్టి

## - సింగరేణి యువతకు దేశ, విదేశాల్లో విద్య, ఉపాధి అవకాశాలపై అవగాహనే లక్ష్యంగా వినూత్న కార్యక్రమం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి విస్తరించి ఉన్న కోల్ బెల్ట్ ప్రాంతంలోని సింగరేణి ఉద్యోగుల పిల్లలు, స్థానిక యువతకు దేశ, విదేశాల్లో ఉన్నత విద్య, ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించి వారిని మంచి స్థానాల్లో నిలిపేలా ప్రోత్సహించేందుకు వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు "చెమట చుక్కలకు తర్ఫీదు" పేరిట సింగరేణి యాజమాన్యం ఈ పథకానికి రూపకల్పన చేసింది. సోమవారం సాయంత్రం రాష్ట్ర సచివాలయం ఎదుట ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహ ప్రాంగణంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు కె.కేశవరావు, మహ్మద్ అలీ షబ్బీర్లు ఈ పథకం లోగోను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశాన్ని సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్ వివరించారు. సింగరేణి కార్మికుల పిల్లలు కేవలం కార్మికులుగానో లేదా ఇతర చిన్న ఉద్యోగాలకే పరిమితం కాకుండా అంతర్జాతీయ స్థాయిలో ఎదిగేందుకు ఉన్న అవకాశాలపై వర్కుషాప్లు, సెమినార్లు, కెరీర్ గైడెన్సును ప్రముఖ నిపుణులతో సింగరేణి ప్రాంతంలో ఏర్పాటు చేయిస్తామన్నారు. దీనివల్ల జాతీయంగా, అంతర్జాతీయంగా ఉన్న అవకాశాలను వారు అందిపుచ్చుకొని వివిధ రంగాల్లో ఉజ్వల కెరీర్లను మలచుకుంటారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇంధన శాఖ కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, జెన్ కో ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రైతు బరోసా ప్రకటించడంతో వీర్నపల్లిలో కాంగ్రెస్ సంబరాలు

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈరోజు రైతు భరోసా కల్పించినందుకు గాను మండల కేంద్రంలో సంబరాలు నిర్వహించా రు. ఈ సందర్భంగా బాణాసంచాలో పేల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్ మాట్లాడుతూ..తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బరోసా ఎకరాకు రూ. 12 వేలను రైతుల ఖాతాలో జనవరి 26న జమ చేస్తుందని రైతు ప్రభుత్వ మని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు పరిపాలనలో ఉండి పదివేల రూపాయలు మాత్రమే చెల్లించింది కనుక కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 12,000 ప్రవేశపెట్టింది ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ తప్పకుండా నెరవేరుస్తున్నారని విద్య వైద్యం పెద్దపీట వేస్తుందని అన్నారు మండల కేంద్రానికి సిసి రోడ్ల నిర్మాణానికి బిల్లును ప్రవేశపెట్టింది అలాగే 30 పడకల ఆసుపత్రి కూడా ప్రవేశపెట్టింది కొద్ది రోజుల్లోనే ఇమిగ్రేషన్ కూడా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూత శ్రీనివాస్, ఏఎంసి చైర్మన్ రాముల నాయక్, డైరెక్టర్లు చంద్రమౌళి, తుడుము రవీందర్, నక్క శ్రీనివాస్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు హరిలాల్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్యకర్తలు కాంతయ్య దేశరాజు కుమార్, జనార్ధన్, గజల్ లాల్ నాయక్, మదన్లాల్ నాయక్, లక్కం బాబు, దార్ల తిరుపతి, మండేపల్లి రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**




భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమగ్ర శిక్ష ఉద్యోగు లు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరిం చాలని 28 రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మెకు మద్దతుగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని 28 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటని అన్నారు. వెంటనే సమగ్ర శిక్ష ఉద్యోగులంద రినీ విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని ఉద్యోగ భద్రతతో కూడిన పెస్కేల్ ఇవ్వాలని, ప్రతి ఉద్యోగికి జీవిత బీమా 10 లక్షలు, ఆరోగ్య బీమా 10 లక్షలు కల్పించాలని, పదవి విరమణ చేస్తున్న వారికి బెనిఫిట్స్ కింద 25 లక్షలు ఇవ్వాలని, ప్రభుత్వ, విద్యాశాఖ నియామకాలలో వెయిటేజ్ కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్, కుర్ర రాకేష్, జిల్లా నాయకులు సాయి భరత్, శివ, సమగ్ర శిక్ష ఉద్యోగులు దేవేందర్ భీమానాదన్, నరేందర్, కోలా దేవరాజు, ఉపేందర్, చంద్రమౌళి, మల్లేశం, పావని, లలిత, లింగవ్వ, శ్యామల, నీరజ, భవాని పాల్గొన్నారు.

# ఏజీపీ గుడిసె సదానందంకు సన్మానం

**సూర్య వేములవాడ**



వేములవాడ సీనియర్ సివిల్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ)గా బాధ్యతలు స్వీకరించిన న్యాయవాది బొడ్డు ప్రశాంత్ కుమార్‌ను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏజీపీ బొడ్డు ప్రశాంత్ కుమార్బార్ అసోసియేషన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, సీనియర్ న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల్ గౌడ్, రేగుల దేవేందర్, పొత్తూరు అనిల్ కుమార్, ప్రతాప సంతోష్, పెంట రాజ్ కుమార్, నక్క దివాకర్, కటకం జనార్ధన్, రాజూరి రమేష్, గొంటి శంకర్, గుజ్జ మనోహర్, నాగుల సంపత్, బొజ్జ మహేందర్, గంగరాజు, అభిలాష్, నవీన్, మహేష్ మహిళా న్యాయావాదులు, సుజాత, అన్నపూర్ణ, పద్మ, సరితలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వ్యవసాయ కూలీలకు ఓ వరం

## - బీసీ ఉద్యమ నేత, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పర్శ హన్మాండ్లు

**సూర్య గంభీరావుపేట**



జనవరి 26 నుంచి రైతు భరోసా కింద ఎకరానికి సంవత్సరానికి 12000 చొప్పున అదే విధంగా భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి రూ.12వేల చొప్పున రైతుల అకౌంట్లో వేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిర్ణయించడం పట్ల గంభీరావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ స్థూపం వద్ద సోమవారం రోజున మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సంబరాలలో టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ ఉద్యమ నేత, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పర్శ హన్మాండ్లు విచ్చేసి మాట్లాడారు పర్శ హనుమాన్లు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం మాటకు కట్టుబడి రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి లోబడి హామీలు నెరవేరుస్తుందన్నారు. జనవరి 26 నుంచి రైతుల రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలే కాక ఇందిరమ్మ ఇండ్లను అదే విధంగా తెల్ల రేషన్ కార్డులను ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపారు. గత ప్రభుత్వం ప్రచారాలు, ఆర్భాటాలు ప్రజలను మభ్యపెట్టాడే తప్ప చేసిన పనులు శూన్యం అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం దోపిడీకి పాల్పడితే కాంగ్రెస్ ప్రభుత్వం బరాబర్ ప్రజాపాలన చేస్తున్నదని పరుస హనుమాన్లు అన్నారు. గతంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను వంచించిందని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 60 వేల ఉద్యోగాలను నియమించిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామచంద్ర రెడ్డి గంగి స్వామి భాస్కర్ రాజు శంకర్ శేఖర్ అంజిరెడ్డి అంజా గౌడ్ వెంకటి అజీమ్, ప్రభాకర్ శ్రీనివాస్ మోహన్ పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రివర్గానికి పాలాభిషేకం చేసిన మండల కాంగ్రెస్ నాయకులు

**సూర్య తంగళ్ళపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ రైతులకు భరోసా కల్పిస్తు, రైతులకు రైతు భరోసా పై మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం పై హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర మంత్రివర్గానికి కృతజ్ఞతలు తెలుపుతూ రాష్ట్ర మంత్రివర్గ ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాల్గం ప్రవీణ్ కుమార్, జిల్లా నాయకులు లింగాల భూపతి, ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు మోర రాజు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు చుక్క రాజశేఖర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ గడ్డం మధుకర్, మాజీ ఏఎంసీ చైర్మన్ లింగం రాణి, మాజీ సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు గుగ్గిల శ్రీకాంత్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు జూపల్లి రాజేశ్వరరావు, మోర లక్ష్మీరాజం, పొన్నం లక్ష్మణ్ గౌడ్, మునిగల రాజు, గుగ్గిల భరత్ గౌడ్, మిరాల శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్, హమీద్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పెద్దల చిత్రపటాలకు క్షీరాభిషేకం

## - కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వం - సీనియర్ కార్పొరేటర్ కొలిపాక సుజాత

**సూర్య-గోదావరిఖని**

రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 నుంచి చేపడుతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తుండడం పట్ల ఇక్కడి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. యువజన కాంగ్రెస్ కార్పోరేషన్ అధ్యక్షులు కౌటం సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్పొరేటర్ కొలిపాక సుజాత పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం వ్యవసాయ భూములన్నింటికి ఎకరాకు రూ.12 వేల చొప్పున రైతు భరోసా పథకం, అలాగే వ్యవసాయ భూములు లేని రైతులకు సంవ



త్సరానికి రూ.12వేల చొప్పున ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద సహాయం చేసేందుకు ప్రభుత్వం ముందుకు రావడం శుభ పరిణామం అని అన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న కొత్త రేషన్ కార్డులు జారీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడానికి ప్రజలు హర్షిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ అంటేనే రైతు ప్రభుత్వమని, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తుందని చెప్పుకొచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం.రవి కుమార్, పాతపల్లి ఎల్లయ్య, బొమ్మక రాజేష్, దీటీ బాలరాజు, గట్ల రమేష్, కొప్పుల శంకర్, నాయిని ఓదెలు, చుక్కల శ్రీనివాస్, యుగంధర్, సింహాచలం, దాసరి విజయ్, ఆడెపు దశరథం, నజీముద్దీన్,గడ్డం శ్రీనివాస్, మాలెం మధు, బుర్ల శ్రీనివాస్, ఎండి గఫూర్, బాబు మియా, కూడుదల శివ, వెంకటరమణ, మద్దెల శ్రీనివాస్, పూసల శ్రీనివాస్, సది, అల్లి శంకర్, గౌస్ బాయ్, ఆవిద్, నాంపల్లి, దొంతుల కిరణ్, శోభ, శారద, రజిత, కనక లక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# 15 వేలు ఇస్తమని రైతులను మోసం చేశారు

## - కాంగ్రెస్ అంటేనే మోసాలకు, నమ్మక ద్రోహానికి బ్రాండ్ అంబాసిడర్
## - బిజెపి పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్ రావు



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

రైతులకు పెట్టుబడి సహాయాన్ని పెంచుతామని, రైతుభరోసా కింద ఏటా ఎకరానికి రూ.15,000 ఇస్తామని ఆశలు పెట్టి ఏడాది కిందట కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి నేడు రూ.12 వేలు ఇస్తామని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నిలువునా మోసం చేసిందని, కాంగ్రెస్ అంటేనే మోసానికి, నమ్మకద్రోహానికి బ్రాండ్ అంబాసిడర్ లాంటిదని బిజెపి కరీంనగర్ పార్లమెంటు కరీంనగర్ బోయినపల్లి ప్రవీణ్ రావు విమర్శించారు. సోమవారం కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సభల్లో ప్రతి చోట రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పుడైతే 10 వేలు, మాకు ఓటేస్తే 15వేలు ఇస్తం" అని ఊరించిండని, కాంగ్రెస్ మేనిఫెస్టో, ఆరు గ్యారంటీల్లో ఈ పథకం వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రకటించిందన్నారు. రైతాంగాన్ని అప్పుడు నమ్మించి ఓట్లు కొల్లగొట్టి గద్దెనెక్కారని, ఇప్పుడు మాటలు మారుస్తూ రైతులను దారుణంగా వంచిస్తున్నారని మండిపడ్డారు. రైతుల ఆశలను కాంగ్రెస్ అడియాసలు చేసిందని, రైతు భరోసాను రైతు గుండెకోతగా మార్చారన్నారు. రైతు భరోసా కింద ఎకరానికి ప్రతి సీజన్లో రూ.7,500 చొప్పున ఇస్తామని చెప్పి, రూ.6 వేలకు కుదించారని విమర్శించారు. వానకాలంలో ఎగ్గొట్టిన రైతు భరోసాను కూడా యాసంగితోపాటు కలిపి ఎకరానికి రూ.15 వేల చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ సగం మందికి ఎగ్గొట్టడం ద్వారా అదొక చిల్లర నాటకంగా మార్చేశారని బోనస్ ఇస్తామన్న హామీ ఉత్త బోగస్గానే మిగిలిపోయిందన్నారు. పంటల బీమా పత్తా లేకుండా పోయిందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే జాతీయ అవార్డు పొందిన పంతకాని శ్రీనివాస్

**సూర్య మంథని**

బీసీ ఉద్యమకారుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ ఉద్యమకారుడు, పంతకాని శ్రీనివాస్ కు బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబాపూలే జాతీయ అవార్డును అందజేసినట్టు బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ తెలిపారు. హైదరాబాదు లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన బహుజన సాహిత్య అకాడమీ ఎనిమిదవ జాతీయ సదస్సులో దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన బహుజన సాహిత్య అకాడమీ ప్రతినిధుల సమక్షంలో జాతీయ



అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ పంత కానీ శ్రీనివాస్ కు మహాత్మ జ్యోతిబాపూలే జాతీయ అవార్డును అందజేశారు. బి ఎస్ ఏ జాతీయ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ మాట్లాడుతూ పంతకాని శ్రీనివాస్ బీసీ ఉద్యమంలో కీలకంగా పనిచేస్తూ బీసీల హక్కుల కోసం చేస్తున్న పోరాటాన్ని, కృషిని గుర్తించి మహాత్మ జ్యోతిబాపూలే జాతీయ అవార్డుకు ఎంపిక చేసినట్లు తెలిపారు. అనంతరం మహాత్మా జ్యోతిబాపూలే జాతీయ అవార్డు గ్రహీత పంత కానీ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ అవార్డు తనపై మరింత బాధ్యత పెంచిందని రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేసి బీసీల ఐక్యతకు, బీసీల రాజ్యాధికారం కోసం కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన బి ఎస్ ఏ ప్రతినిధులతో పాటు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎం ఎం గౌతం, స్పెషల్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ తాటిపల్లి ఈశ్వర్, ప్రతినిధులు మట్ట ప్రభాత్ కుమార్, బాలయోగి, షాజీ, తాటి కంటి ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి 4X100 రిలే పరుగు పోటీలో రజత పతకం పొందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు

## - ఉపాధ్యాయ వృత్తితోపాటు అథ్లెటిక్‌గా రాణింపు
## - భారత స్కాట్స్ అండ్ గైడ్స్ పెద్దపెల్లి జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్‌గా కొనసాగుతూ...

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం కల్వచర్ల ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్(హిందీ)గా పనిచేస్తున్న మల్లారపు శంకర్ హైదరాబాద్‌లోని గచ్చిబౌలి జీ.ఎం.సీ బాలయోగి స్టేడియంలో జరిగిన 11వ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ స్టేట్ ఛాంపియన్షిప్ పోటీలలో 4x100 (400 మీటర్ల) రిలే పరుగు విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలో పెద్దపల్లి జిల్లా తరపున పాల్గొని ద్వితీయస్థానంలో నిలిచి రజత పతకం పొందారు. 55o పురుషుల విభాగం ఐదు కిలోమీటర్ల నడక పరుగులో కూడా పాల్గొన్నారు. పెద్దపల్లి జిల్లా భోజన్నపేటకు చెందిన మల్లారపు శంకర్ భారత స్కాట్ సెండ్ గైడ్స్, పెద్దపల్లి జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్‌గా కొనసాగుతునే, తను పనిచేస్తున్న పాఠశాల విద్యార్థులకు హిందీతో పాటు ఖాళీ



సమయంలో పలు క్రీడలలో తర్ఫీదునిస్తూ స్కాట్స్ అండ్ గైడ్స్ శిక్షణ ఇస్తున్నారు. తెలంగాణ వ్యాప్తంగా 19 జిల్లాల నుండి 930 మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ ఈవేంట్లో పెద్దపల్లి జిల్లా మాస్టర్ అథ్లెటిక్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గజ్వేల్లి పురుషోత్తం, కళ్లెం మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాస్టర్స్ క్రీడాకారులతో పాల్గొని రెండు స్వర్ణ, నాలుగు రజిత, మరియు ఆరు కాంస్యలతో 12 పతకాలు పొందగా మొదటిసారి పాల్గొని రజత పతకం పొందడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు మల్లారపు శంకర్ తెలిపారు. తనను ప్రోత్సహించి, అవకాశం కల్పించిన పెద్దపెల్లి జిల్లా మాస్టర్స్ అథ్లెటిక్స్ అసోసియేషన్ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. తోటి ఉపాధ్యాయుడు రజత పతకం పొందడం పట్ల కల్వచర్ల జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

# అడ్రియాల లాంగ్ వాల్ యంత్రాలు ఎంతో సక్సెస్ అయ్యాయి

## - రూ.800 కోట్ల మూలధనం తీరిపోయింది
## - డైరెక్టర్ (ఈ&ఎం, ఆపరేషన్స్) సత్యనారాయణ రావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



దేశంలోనే అతిపెద్ద గనిగా పేరొందిన అడ్రియాల గని లో అత్యాధునిక టెక్నాలజీ కలిగిన లాంగ్ వాల్ యంత్రాలు సక్సెస్ అయ్యాయి వీటికి సంబంధించి రూ.800 కోట్ల మూలధనం తీరిపోయింది. గత 15 ఏళ్లుగా ఈ యంత్రాలతో వన్ సీమ్ లోని మూడు ప్యానల్ లో సుమారు పది మిలియన్ టన్నుల బొగ్గు తీశాం. జర్మనీ దేశానికి చెందిన క్యాటర్ పిల్లర్ లాంగ్ వాల్ యంత్రాల ద్వారా బొగ్గు ఉత్పత్తి సాధించాం. ప్రతి సంవత్సరం మనం 18 మిలియన్ టన్నుల బొగ్గు తీస్తే లాభాల బాట పడుతాం. మన సీఅండ్ ఎండీ నుణావత్ బలరాం నాయక్ ఆధ్వర్యంలో అడ్రియాల గనికి బంగారు భవిష్యత్తు ఉంది. దేశంలోనే ఇటువంటి బొగ్గు గని ఎక్కడ లేదు. ఈ గనిలో మరిన్ని నూతన టెక్నాలజీలు ప్రవేశపెడుతున్నాం. ఉన్నతాధికారులు అధికారులు సూపర్వైజర్లు కార్మికుల సహకారంతో ఈ విజయం సాధించాం.

# రాఘనేడు గ్రామాన్ని రూరల్ మండలంగా ప్రకటించాలి

## - జిల్లా కలెక్టరుకు వినతిపత్రం

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండల పరిది లోని రాఘనేడు గ్రామాన్ని రూరల్ మండలంగా ప్రకటించాలని తంగెడ రాజేశ్వర రావు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేర కు సోమవారం జిల్లా కలెక్టరుకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం రాజేశ్వరరావు మాట్లాడుతూ, చిన్న జిల్లాల ఏర్పాటులో భాగంగా పెద్దపల్లి మండల కేంద్రాన్ని జిల్లాగా మార్చారని తెలిపిన ఆయన రూరల్ మండలా న్ని రాజకీయ కారణాల వల్ల ఏర్పాటు చేయలేదన్నారు. మళ్ళీ కొత్త మండ లాల అంశం తెరమీదకు రావడాన్ని స్వాగతించిన ఆయన మండల కేంద్రానికి ఉండవలసిన అన్ని అర్హతలు రాఘనేడు గ్రామానికి ఉన్నాయ న్నారు. 13గ్రామ పంచాయతిలకు సమాన దూరంలో ఉండటంతో పాటు కేంద్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేయదలిచిన ఎయిర్ పోర్టుల జాబితాలో రాఘనేడు పేరు ఉండటం గమనించాలని కలెక్టరుకు వివరిం చారు. రాఘనేడును రూరల్ మండలంగా ప్రకటించని పక్షంలో ఉద్య మాలకు పిలుపునిస్తామని రాజేశ్వరరావు స్పష్టం చేశారు. వినతిపత్రం సమర్పించిన వారిలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు బుర్ర అంజ య్య, మల్కా కుమారస్వామి, మామిడిపల్లి బాపయ్య, పిప్పళ్ళ శ్రీనివాస్, గుమ్మడి విజయ్, సూత్రం పరమేష్, తాళ్ల లక్ష్మణ్, గుర్రాల లింగయ్య, చింతపండు మల్లయ్య, కట్ల కనకయ్య, చింతపండు శంకరయ్య, మల్కా మధు, మల్కా కొమురయ్య, రామోజీల చారి, ఇల్లందుల అంజిబాబు, వేల్పుల బాపు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

**సూర్య - కథలాపూర్**



అన్నదాతలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందనడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న రైతు భరోసా, రైతు ఋణమాఫీ వంటి పథకాలే నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజు అన్నారు. టి పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపు మేరకు ఈ నెల 26నుండి రాష్ట్రంలో అమలు చేయబోతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు మంత్రి వర్గం సంపూర్ణ మద్దతు తెలిపిందని పేర్కొన్నారు. అంతకు ముందు మండల కేంద్రంలోని ప్రధాన కూడలి వద్ద పటాసులూ పేల్చి, స్వీట్లు పంచి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పూంద్ర నారాయణ రెడ్డి,పీసీసీ కార్యవర్గ సభ్యుడు తోట్ల అంజయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజీమ్, వెగ్యారపు శ్రీహరి, ఆకుల సంతోష్,అంబటి రాధ కృష్ణ, వెలిచాల సత్యనారాయణ, జవ్వాజి చౌదరి ,వర్దినేని లింగారావ్, న్యావనంది శేఖర్, పులి హరి ప్రసాద్, ఆకుల శంకర్, జవ్వాజి రవి,పోచంపల్లి ప్రేమ్, ద్యావనేని రాజు, హఫీజ్, రమేశ్ నాయక్, కారపు గంగాధర్,తుకారాం తదితరులు ఉన్నారు.

# సింగరేణిలో జేఎంఈటీల, సూపర్వైజర్ల పాత్ర కీలకం

## -జీఎం లు నరేంద్ర ,కొప్పుల

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణిలో జేఎంఈటీల, సూపర్వైజర్ల పాత్ర కీలకమని ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు,ఏపీఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు అన్నారు.అడ్రియాల ప్రాజెక్టు ఏరియా ఎం.వి.టి.సి లో కొత్తగా రిక్రూట్ అయిన జే.ఎమ్.ఈ. టి లకు, సూపర్వైజర్స్ కు శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఇద్దరు జీఎం లు హాజరయ్యారు. సింగరేణి కంపెనీలో ఉద్యోగం దొరకడం ఒక అదృష్టంగా భావించాలని అన్నారు. మన కంపెనీలో సూపర్వైజర్స్,ఉత్పత్తి, ఉత్పాదకతలో మూలస్తంభం లాంటివారని మేనేజ్మెంట్ కు, కార్మికులకు మధ్య వారధిగా నిలుస్తరన్నారు. కార్మికుల సమస్యలను పై అధికారులకు తెలియజేస్తూ,మేనేజ్మెంట్ ద్వారా వచ్చే సంస్కరణలు అమలు చేస్తూ రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకత సాధించే విధంగా కార్మికులలో అవగాహన పెంపొందిస్తారు. పని స్థలాల్లో ప్రమాదాలు జరగకుండా కార్మికుల ముందుండి పని జరిగేటట్లు చూస్తూ, కంపెనీ అభివృద్ధిలో ముఖ్య భూమిక పోషిస్తారని సందేశం ఇచ్చారు. మహిళలు అన్ని రంగాలలో ఎప్పటినుండో ఉద్యోగాలు చేస్తున్నప్పటికీ ఇప్పుడు మైనింగ్ రంగంలోకి కూడా రావడం శుభ సూచకమని, మహిళలు పనిచేస్తున్న సంస్థ లోపల వారి పాత్రను పురుషులకు తీసిపోకుండా చేస్తున్న వారి కార్యక్రమాలను మనం చూస్తున్నామన్నారు. అదేవిధంగా ఈ కంపెనీలో మహిళలు కూడా ముఖ్య భూమిక పోషించే విధంగా ముందుకు రావాలని కొత్తగా రిక్రూట్ అయిన మహిళా జేఎంఇటిలకు సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వీటీసీ మేనేజర్ సుజిత్, ఏ టి ఓ శ్రీనివాస్, ఇన్స్ట్రక్టర్స్ నాగెల్లి సాంబయ్య, మార్త వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో 51 మంది జీఎం లకు హెూండా సిటీ కార్ల కేటాయింపు

## - సుమారు రూ.7.14 కోట్లు

## - టెండర్లు పిలిచిన టెండర్లు యజమాన్యం

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణిలో జీఎం లకు హెూండా సిటీ బీఎస్-5/ఆర్.డీ.ఈ, పెట్రోల్ వెర్షన్ వివిఎంటీ మోడల్ కార్లను కేటాయించాలని యజమాన్యం నిర్ణయిం చింది. ఈ మేరకు నాలుగు సంవత్సరాల పాటు అద్దె ప్రాతిపదికన అందించడం, షరతులు, వాహనం పనితీరు %డ% సింగరేణి అవసరాల ఆధారంగా 1 (ఒక) సంవత్సరం పొడిగింపు నిబంధనతో యూనిట్ రేట్ సిస్టమ్ లో టెండర్లు పిలిచారు. జీఎంలు సీపీపీ,అర్జీ-3, భూపాలపల్లి,ఆర్జీ-1,బెల్లంపల్లి, మణుగూరు, ఎల్లందు,కొత్తగూడెం, శ్రీరాంపూర్, అడ్రియాల,ఆర్జీ-2, మందమర్రి, ఎస్.టి.పి.పి,ఎఫ్%డ%ఏ-ఐఏ, డైరెక్టర్ ఓఎస్డీ పీపీ,ఆర్%డ%డీ, ఎన్విరల్మెంట్,ఎఫ్%డ%ఏ,ఈఈ%డ%సీ.ఎస్.ర్ పర్సనల్,సర్వే, కాంట్రాక్ట్ మేనేజ్మెంట్, మెటీరియల్ పర్చేస్, కొత్తగూడెం క్వాలిటీ మేనేజ్మెంట్, స్టోర్స్, ఎక్స్ప్లోరేషన్,ఈ%డ%ఎం టీఎస్, ఎస్.టి.పి.పి చీఫ్ ఈ%డ%ఎం, కొత్తగూడెం సేఫ్టీ, బెల్లంపల్లి క్వాలిటీ మేనేజ్మెంట్ ,రెస్క్యూ, ఈఅండ్ ఎం యుజీఎం,ఈఅండ్ ఎం ఎస్టీపీపీ, ట్రాన్స్పోర్ట్, డబ్ల్యూ ఎస్ అండ్ ఈ ఎం, సెక్యూరిటీ, పర్సనల్ వెల్ఫేర్, కార్పొరేట్ క్వాలిటీ మేనేజ్మెంట్, చీఫ్ మెడికల్ ఆఫీసర్, ఐ ఎండ్ పి ఎం పర్సనల్, ఐఆర్ పీ ఎం,హెచ్ఆర్డీ, ఎం.ఎస్,ఎడ్యుకేషన్, ఎస్టేట్, సివిల్, ఐటీ,ఈ అండ్ ఎం ఓసీపీ,కార్పొరేట్ సేఫ్టీ, పీ%డ%పీ జీఎం లకు ఈ కార్లు అందించనున్నారు. ఈ కారు ఒక్కంటికి సుమారు రూ.14 లక్షల వరకు ధర ఉంది. 51 కార్లకు గాను సుమారు రూ.7.14 లక్షల ఖర్చు అవుతుంది. యూనిట్ రేటు టెండర్ల కింద భూ నిర్వాసితులు, రిటైర్డ్ కార్మికులు, వారి కుటుంబ సభ్యులు ఈ టెండర్లలో పాల్గొనవచ్చు. ఈనెల 11వ తేదీలోగా టెండర్లు దాఖలు చేయాలి

# జిల్లా కలెక్టర్‌కు కేటీఆర్ క్షమాపణ చెప్పాలి

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు గునుకుల దేవేందర్ రెడ్డి సోమవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..కలెక్టర్ పరిచిన కేటీఆర్ మాటలు మాటలను బిజెపి పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. రాజన్న సిరిసిల్ల స్థానిక ఎమ్మెల్యే మాజీ మంత్రి కేటీఆర్ ఇటీవల రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సమావేశంలో తీవ్రంగా దుర్భాషలాడి తీవ్రంగా అవమానించారు మీ చేతిలో 10 సంవత్సరాల అధికారంలో ఉన్నప్పుడు అందరూ మంచివారే అన్నారు ఇప్పుడు అధికారంలో లేక అహంకారంతో చేతుల్లో అధికారం లేదని మీరు చేసిన అక్రమాలు ఒక్కొక్కటి బయట పనులు ఉన్నాయని అన్నారు. మీరు రాజకీయ నాయకులు మాత్రమే ప్రజలు ఓట్లు వేసి మా అయితే ఐదు సంవత్సరాలు అధికారంలో ఉంటారు ఉంటారు .అని అన్నారు జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కేటీఆర్ క్షమాపణ చెప్పాలని వారిపై తగిన చర్యలు తీసుకోవాలని బిజెపి పార్టీ తరపున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు.



# విద్యారత్న నేషనల్ అవార్డును అందుకున్న కళాధర్ రెడ్డి

**సూర్య, సెంటినరీ కాలనీ**

విద్యారత్న నేషనల్ అవార్డును రామగిరి మండలం సెంటినరీ కాలనీకి చెందిన విద్యావేత్త రామగిరి పబ్లిక్ స్కూల్ వ్యవస్థాపకులు కధారి కళాధర్ రెడ్డి అందుకున్నారు. తేదీ: 15-12-2024 రోజున ఢిల్లీ రాజధానిలో సాయి మందిరంలో అవార్డు కార్యక్రమానికి కొంతమంది అనివార్య కారణాల వలన రానివారికి, ఇట్టి అవార్డులను హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఇవ్వడం జరిగింది. ఇట్టి విద్యారత్న నేషనల్ అవార్డును డి.ఎస్.ఏ బహుజన సాహిత్య అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల సుదర్శన్, జాతీయ కమిటీ సభ్యులు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు భూపల్లి జ్యోతి,రాష్ట్ర కమిటీ సభ్యులు అందజేసారు. విద్యారంగంలో దాదాపు 20 సంవత్సరాల నుండి పాఠశాల హెడ్మాస్టర్ గా, కరస్పాండెంట్ గా విద్యార్థుల యొక్క అభివృద్ధికి, సామాజిక సేవలో భాగంగా అప్పుడు మెదడు వాపు వ్యాధి వ్యాప్తి చెందుతున్న సమయంలో బెలడోనా మాత్రలు విద్యార్థులకు, పరిసర ప్రాంతాల వాసులకు ఉచిత పంపిణీ చేయడం, అనాధ పాఠశాలల విద్యార్థులు ఆర్థిక సాయం, అంధ విద్యార్థుల పాఠశాలలకు మా విద్యార్థులచే ఆర్థిక సహాయం చేయించాడు. మన దేశంలో భూకంపాలు సంభవించిన లాతూర్ వారికి విద్యార్థులు అత్యధిక మొత్తంలో సహాయము చేశారు. సమాజంలో అంటరానితనము పాఠశాలలో సహపంక్తి భోజనాలు అన్ని కులాలు సమానంగా ఏర్పాటు చేయడం మూఢనమ్మకాలపై అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేసాడు. విద్యావంతుల వేదిక ద్వారా తెలంగాణ ఏర్పాటుకు ప్రజలను చైతన్యము, ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఉచిత విద్యా బోధన వంటి కార్యక్రమాలు దృష్టిలో ఉంచుకొని అవార్డుకు ఎంపిక చేశారు.

# ఆపన్న హస్తం అందించండి

**-క్యాన్సర్ తో బాధపడుతున్న మహిళ -చికిత్స కోసం రూ.5 లక్షలు అత్యవసరం**

**-దాతల సాయం కోసం ఎదురుచూపు -అదుకోవాలని కన్నకూతుళ్ల వేడుకోలు**

**సూర్య కోనరావుపేట (02):**

కోనరావుపేట మండలంలోని మామిడిపల్లి గ్రామానికి చెందిన లోకుర్తి రజిత అనే నిరుపేద కుటుంబానికి చెందిన మహిళ కూలీ పనిచేస్తూ కుటుంబ భారాన్ని మోస్తుంది. భర్త తన వెంట లేక ఇద్దరు కూతుళ్లను కైకిలికి వెళ్లి సాకుతుంది. ఈక్రమంలో ఆరోగ్యం సరిగా లేక దవాఖనకు వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోగా క్యాన్సర్ అనే మహమ్మారి వచ్చిందని తెల్చిచెప్పారు. దీంతో చేతిలో డబ్బులు లేక మెరుగైన వైద్యం చేయించు కోలేక తీవ్ర మనోవేదనకు గురైంది. ఇటీవల వ్యాధి మరింత తీవ్రం కావడంతో కరీంనగర్ లోని ఓ దవాఖనకు వెళ్లింది. పరీక్షించిన వైద్యులు రోజు రోజుకు ఆరోగ్యం క్షీణిస్తుందని చికిత్స కోసం రూ.5 లక్షలు అత్య అవసరమని చెప్పడంతో కుటుంబ సభ్యులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. వైద్య ఖర్చుల కోసం దాతలు సాయం చేసి తమ తల్లిని కాపాడాలని రజిత కూతుళ్లు వినీల, వినిత వేడుకుంటున్నారు.సాయం అందించేవారు సంప్రదించాలి ఫోన్ ఫే నెంబర్: 7993268667 లోకుర్తి రజిత బ్యాంక్ పేరు: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకు ఖాతా నెంబర్: 62283641961, బ్రాంచ్ వేములవాడ

# ఉన్నత లక్ష్యంతో విధ్యార్థులు రాణించాలి

**- సామాజిక సేవలో ప్రతీ ఒక్కరూ ముందుండాలి**

**- పోలీస్ హౌసింగ్ బోర్డు మాజీ చైర్మన్ కోలేటి**

**సూర్య -పెద్దపల్లి రూరల్**



ఉన్నత లక్ష్యంతో విధ్యా ర్థులు చదువుల్లో రాణిం చాలని రాష్ట్ర పోలీస్ హౌసింగ్ బోర్డు మాజీ చైర్మన్ కోలేటి దామోదర్ అన్నారు. పెద్దపల్లి మండలం రాగినేడు ప్రభుత్వ పాఠశాలకు బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ ఆద్వర్యంలో సోమవారం రెండు బీరువాలు, 15సైకిళ్ళు, మధ్యాహ్న భోజనం ప్లేట్లు, విధ్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా బెస్ట్ రన్నర్స్ కోలేటీ సతీష్ ను అభినందించారు. ఈసందం్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో దామోదర్ మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ తమవంతుగా తోటివారికి సామజిక సేవ చేయాలని పిలుపు నిచ్చారు.బెస్ట్ రన్నర్ సతీష్ మాట్లాడుతూ జీవితంలో కష్టపడి అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని అవగాహణ చెడుకు దూరంగా ఉండాలని, తద్వారా మంచి ఆలోచనలు పెంచుకుని సన్మార్గంలో పయనించాలని సూచించారు. అనంతరం విధ్యార్థులకు సైకిళ్ళు, బ్యాగులు, ప్లేట్లు పంపిణీ చేశారు. ఈసం దర్భంగా గ్రావ ్సస్థులు కోలేటి దామోదర్, సతీష్ లను ఘనంగా సత్కరిం చారు. కార్యక్ర మంలో హెచ్ఎంలు చాట్ల ఆగయ్య, మెరుగు సతీష్, కోలేటి రమేష్, ఆల్లంకి లింగమూర్తి, కోలేటీ సంపత్, కోలేటి శ్రీనివాస్, అమ్మ ఆదర్శ పాఠశాల ఛైర్మన్ పద్మ, గుమ్మడి విజయ్, తంగెడ రాజేశ్వర్ రావు, మామిడిపల్లి బాపయ్య, బుర్ర అంజయ్య, కనకయ్య, శ్రీనివాస్, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతూ బాలుడు మృతి

**సూర్య, హుజురాబాద్.**

హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని తోకలపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ దొండపాటి రత్నాకర్ రెడ్డి చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడని గ్రామస్తులు తెలిపారు. వారి కథనం ప్రకారం.. గత నెల 21న తన ఇంటి నుంచి రోడ్డు దాటుతుండగా హుజురాబాద్ నుంచి జమ్మికుంట వైపు వెళ్తున్న ఓ కారు ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే అతడిని హుజురాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అక్కడి నుంచి హనుమకొండకు పరిస్థితి విషమించడంతో హైదరాబాద్కు తరలించారు. కాగా సోమవారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వారు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

# ఇల్లంతకుంట మండల జాతీయ బీసీ సంక్షేమ సంఘ కమిటీ అధ్యక్షులు గా గుంటి మహేష్

**సూర్య, ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట మండల జాతీయ బి సి సంక్షేమ సంఘం ఆధ్యక్షులుగా, పోత్తురు గ్రామానికి చెందిన గుంటి మహేష్ ఎన్నిక అయ్యారు. జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు సూచన మేరకు ఇల్లంత్ కుంట మండల అధ్యక్షులు గుంటి మహేష్ ఆధ్వర్యంలో మండల కమిటీ ప్రధాన కార్యదర్శిగా బత్తిని స్వామి, ఉపాధ్యక్షులుగా బోయిని రంజిత్, కార్యదర్శి గా పున్ని సంపత్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎగుర్ల శ్రీనివాస్ లకు నియామక పత్రాలను సోమవారం అందజేశారు.గ్రామాల్లో బీసీ హక్కులకోసం బీసీ లను ఏకథటిపైన తీసుక వచ్చి బీసీ లను చైతన్యం చేయాలనీ తగు సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎడ్ల నరేందర్, సిలువేణి మల్లేశం, బీసీ నాయకులు తిప్పారపు శ్రావణ్,వంశీ, పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తహసిల్దార్ కు వినతిపత్రం అందజేత

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో రైతులకు రైతు భరోసా ఎకరానికి 15000 ఇస్తామని వాగ్దానం చేసి, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎకరానికి 12,000 ఇస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన నేపథ్యంలో దానికి నిరసనగా మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన గ్యారెంటీ మేరకు ఎకరానికి15000 రూపాయలు రైతు భరోసా ఇవ్వాలని మండల తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గజబింకర్ రాజన్న, మాజీ ఎంపీపీ పడిగల మానస రాజు,మాజీ సర్పంచులు మాట్ల మధు,ఘనప శివజ్యోతి,మండల ప్రధాన కార్యదర్శి మధుసుదన్ రెడ్డి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు అంకరపు రవీందర్,గుండు ప్రేమ్ కుమార్,ఆగమ్ రావ్,చిలువేరు చిరంజీవి,బుస్స లింగం,తంగళ్ళపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు బండి జగన్,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట

**- భూమిలేని వ్యవసాయ కూలీలను ఆదుకునేందుకు చర్యలు - రాజకీయాలకతీతంగా అభివృద్ధికి కృషి**

**- కళ్యాణలక్ష్మి,సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ - ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**సూర్య కోనరావుపేట**

రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం కోనరావుపేట మండల కేంద్రంలోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. 85 మంది లబ్ధిదారులకు రూ.85 లక్షల 9 వేల కళ్యాణ లక్ష్మి,రూ.15 లక్షల 1 వెయ్యి విలువ గల చెక్కులను 50 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం మండల కేంద్రంలోని సింగిల్ విండో లో నూతనంగా నిర్మించిన గోదాం ను ప్రారంభించారు. ఏర్పాటుచేసిన సమావే శంలో ఆయన మాట్లాడుతూ..... సహకార సంఘాలు రైతుల ఆర్థిక అభివృద్ధికి, రైతులకు తమ వంతు సేవ చేసేందుకు దోహదపడుతున్నాయన్నారు. ప్రభుత్వాలు సహ కార సంఘాలను గుర్తించి వాటికి చేయూతని అందిస్తున్నాయని, మన ప్రాంతంలో రైతులకు ఉపయోగపడేలా కోల్డ్ స్టోరేజ్లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతులకు గిట్టుబాటు ధర లేని సమయంలో వాటిని స్టోరేజ్ చేసుకుని, మద్దతు ధర వచ్చిన తర్వాత అమ్ముకునే వెసులుబాటు ఉంటుందన్నారు. రైతులను రాజుగా చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని అందులో భాగంగానే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల



రుణమాఫీ చేశామన్నారు. గత ప్రభుత్వం రైతు రుణమాఫీ పేరిట పావల చేశారే తప్ప పూర్తిగా చేయలేదన్నారు. ప్రజా ప్రభుత్వం లో సంవత్సరం పూర్తిగా కుండానే సుమారు 21 వేల కోట్ల మేర రైతు రుణమాఫీ చేశామన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఏడు లక్షల కోట్ల అప్పుల కుప్పగా మార్చిందని, అయినా కూడా సంక్షేమం,అభివృద్ధి ఎక్కడ ఆపలేదన్నారు. సంవత్సర కాలంలో రైతుల ప్రయోజనాల కోసం రాష్ట్రంలో రూ.54 వేల కోట్ల అందజేయడం జరిగిందని పేర్కొన్నారు. వచ్చే నెల నుండి రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. వేములవాడ నియోజకవర్గం పరిధిలో ఇప్పటివరకు 11 కోట్ల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు, ఎల్వోసీలు మంజూరు చేయించడం జరిగిందని పేర్కొన్నారు. పేదవారికి ఆరోగ్యపరంగా ఇబ్బందులు తలెత్తితే వెంటనే ఎల్వోసీ లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. గత ప్రభుత్వం కేవలం రూ.10 వేలు మాత్రమే రైతుబంధు ఇచ్చిందని, అంతకంటే ఎక్కువగా రైతు భరోసా పథకం ద్వారా ప్రతి ఏటా ఎకరానికి రూ.12వేలు రైతులందరికీ పెట్టుబడి సాయం చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఎలాంటి షరతులు లేకుండా వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ రైతు భరోసా చెల్లిస్తామన్నారు. జనవరి 26న రిపబ్లిక్ డే సందర్భంగా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ఘనంగా ప్రారంభి స్తామని తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 15 లక్షల నుంచి 17 లక్షల మంది భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలు ఉన్నాయని అంచనా వేయడం జరిగిందని, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా 15 లక్షల కుటుంబాలు లబ్ధి పొందనున్నారని తెలిపారు. రాజకీయాల కతీతంగా మన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చుకాయల ఎల్లయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాల్లపల్లి ప్రభాకర్,సింగిల్ విండో చైర్మన్లు బండ నర్సయ్య యాదవ్, సంకినేని రామ్మోహన్ రావు, వైస్ చైర్మన్ అనుపాటి భూమిరెడ్డి, తహసిల్దార్ విజయప్రకాశ్ రావు, ఏఎంసీ డైరెక్టర్లు ,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులను దాగా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**- బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య**

**సూర్య చిగురుమామిడి**

చిగురుమామిడి మండల తాసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతూ కాంగ్రెస్ ప్రభుత్వము రైతులను దగా చేస్తు, మోసపూరితమైన హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వము అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను మర్చిపోయి రైతులను మోసం చేస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు పెట్టుబడి సాయం కింద ఏటా పదిహేను వేలు ఇస్తామని వాగ్దానం చేసి, అధికారంలోకి రాగానే మాటమార్చి పన్నెండు వేలు మాత్రమే ఇస్తామని రైతులను కాంగ్రెస్ మోసం చేసిందని, దీనికి నిరసనగా మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యలయం వద్ద బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మామిడి అంజయ్య అధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు, రైతులతో కలిసి దర్నా చేశారు. అనంతరం సీనియర్ అసిస్టెంట్ తారారాణి కి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీఆర్ఎస్ నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి హాజరై



మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో అలవికాని హామీలు ఇచ్చి రాష్ట్రంలోని అన్ని వర్గాలను ఇబ్బంది పెడుతుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పెట్టుబడి సాయం ఎటా పది వేలు రెండు దపాలుగా ఇచ్చి రైతులకు అండగా నిలబదిందన్నారు. కాని ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కొర్రిలు పెడుతు సంక్షేమ పథకాలలో కోతలు పెడుతుందన్నారు. ఎన్నికల ముందు వండ్లకు ఐదు వందల రూపాయలు బోనస్ ప్రకటించి, ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే అంటుందని ఆగ్రహం వ్యక్తం చేసారు. రైతులు ధాన్యం కొనలేక ఈ ప్రభుత్వం చేతులు ఎత్తేస్తే...గత్యంతరం లేక ప్రవేటు మిల్లులకు తక్కువ ధర అమ్ముకుని నష్టపోయారని వాపోయారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు పదిహేను వేల రూపాయలు పెట్టుబడి సహాయం ఇవ్వాలని, లేకపోతే పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణరెడ్డి,మాజీ బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రామోజు కృష్ణమాచారి,బీసి సెల్ నాయకులు అనుమండ్ల సత్యనారాయణ, మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు సర్వర్ పాషా, సింగిల్ విండో వైస్ చైర్మన్ కరివేద మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు కానుగంటి భూంరెడ్డి,బెజ్జంకి లక్ష్మణ్,మాజీ ఎంపీటీసి మిట్టపల్లి మల్లేషం, చిగురుమామిడి గ్రామశాఖ అధ్యక్షులు అకవరం మఠం శివప్రసాద్, బుర్ర తిరుపతి, కొమ్ము కొంరయ్య, పిల్లి వేణు, నాయకులు మహాకాళి కొమరయ్య, శరబంద రెడ్డి, నరేందర్ రెడ్డి, గీట్ల తిరుపతిరెడ్డి, కొత్త కైలాసం,పెనుకుల తిరుపతి, పీచు నరేందర్ రెడ్డి, రమేష్, మైలారపు చంద్రయ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు నాయకత్వ లక్షణాలు పెంచుతాయి

**- సిఐ తిరుమల్ గౌడ్**

**సూర్య, హుజూరాబాద్**

క్రీడల పట్ల విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలని, క్రీడల వల్ల నాయకత్వ లక్షణాలు పెంచుతాయని హుజురాబాద్ టౌన్ సిఐ సిహెచ్ తిరుమల్ గౌడ్ అన్నారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఏబివిపి ఆధ్వర్యంలో ఖేలో భారత్ - 2025 కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పాటునిస్తాయని అన్నారు. విద్యార్థులందరూ సమాజానికి ఉపయోగపడే గొప్ప వ్యక్తులుగా తయారు కావాలన్నారు. నేటి విద్యార్థులు స్వామి వివేకానంద చూపిన బాటలో నడవాలని అన్నారు. జిల్లా కన్వీనర్ పూసల విష్ణు మాట్లాడుతూ జనవరి 12న వివేకానంద జయంతి, జనవరి 23న నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతుల సందర్భంగా ఖేలో భారత్ - 2025 నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాంస్కృతి, సాంప్రదాయాలను కాపాడు కోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని వివిధ పాఠశాలల



కళాశాలల విద్యార్థులకు వివిధ అంశాల్లో క్రీడలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గౌస్కుల అజయ్, నగర ఉపాధ్యక్షులు రాజ్ కుమార్, హాస్టల్స్ కన్వీనర్ అభిలాష్, కో-కన్వీనర్ జస్వంత్, స్పోర్ట్స్ కన్వీనర్ హరీష్, కో-కన్వీనర్ బిట్టు, కార్యకర్తలు అనురాగ్, విజయ్, రాంచరణ్, సంజయ్, అంజి పాల్గొన్నారు.

## యోగా అనేది ఆధ్యాత్మిక క్రమశిక్షణ ...

**- యోగా నిపుణులు, ప్రాంత యోగ విశేష ప్రముఖులు పొట్లూరి భలేంద్ర**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




యోగా అనేది ఆధ్యాత్మిక క్రమశిక్షణ లాంటిదని, యోగ మనసు, శరీరం మధ్య సామరస్యాన్ని తీసుకురా వడంపై దృష్టి పెడుతుందని , ఆరోగ్యకరమైన జీవనానికి యోగ ఎంతో ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరి నిత్యజీవిత౦లో యోగ ఒక భాగం కావాలని యోగా నిపుణులు, ప్రాంత యోగ విశేష ప్రముఖులు పొట్లూరి భలేంద్ర అన్నారు. మాధవ సేవ సమితి కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ముందుగా యోగా విశిష్టతను తెలియజేసి , ఆసనాలు, ప్రాణాయామం ఆరోగ్య జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ సహా సంఘచాలక్ రమణాచారి , మాధవ సేవ సమితి అధ్యక్షులు యెలంకి హన్మంతరావు . సమితి సంయుక్త కార్యదర్శి కామారపు ప్రసాద్ పాల్గొన్నారు.

## ఎస్ఎస్ఏ ఉద్యోగులకు ఇచ్చిన హామీని సీఎం నెరవేర్చాలి

**- 28వ రోజుకు చేరిన ఎస్ఎస్ఏ ఉద్యోగుల నిరవధిక సమ్మె**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్ఎస్ఏ ఉద్యోగులకు ఇచ్చిన మాటను నెరవేర్చాలని పలువురు నాయకులు డిమాండ్ చేశారు. 28వ రోజు నిరవధిక సమ్మెలో భాగంగా టిడిపి జిల్లా నాయకులు కళ్యాడపు ఆగయ్య, రోడ్డ శ్రీధర్, రాజేశం మల్లేశం రాజమల్లు శ్రీనివాస్ రెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సుంకరి సంపత్, ఫార్వర్డ్ బ్లాక్ జిల్లా కార్యదర్శి బండారి శేఖర్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు అరవింద్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ శ్రీకాంత్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ......గత ఏడాది సెప్టెంబర్ 13న పిసిసి అధ్యక్షుని హోదాలో ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగులు హనుమకొండలో ఏకశిల పార్క్ వద్ద చేస్తున్న దీక్ష శిబిరాన్ని సందర్శించి కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే వందరోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.సమగ్ర శిక్ష ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు అయిన రెగ్యులరైజేషన్, ఉద్యోగులకు 10 లక్షల హెల్త్ కార్డులు, జీవిత బీమా, మహిళా ఉద్యోగులకు 108 రోజులు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు, 61 సంవత్సరాలు నిండిన ఉద్యోగులకు 20 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్స్. మరణించిన ఉద్యోగ కుటుంబాలకు 15 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. గత 18 సంవత్సరాలుగా సమగ్ర శిక్షలో వివిధ విభాగాలలో సేవలందిస్తూ వెట్టి చాకిరి చేస్తున్నామన్నారు. వెట్టి చాకిరి నుంచి విముక్తి కలిగించాలని కొండగట్టు అంజన్నను వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవా ధ్యక్షులు బెజ్జంకి ఆంజనేయులు,జిల్లా అధ్యక్షులు గుండా రాజిరెడ్డి, జిల్లాప్రధాన కార్యదర్శి మహేశ్,జిల్లా ఉపాధ్యక్షులు రమేష్, రవిచంద్ర, శ్రీనివాస్,భరత్ కేజీబీవీ ప్రత్యేక అధికారులు ,పీజీసీఆర్టీలు,సి ఆర్ టి లు, డిపిఓ స్టాఫ్,ఐఇఆర్పిలు, సిఆర్పిలు, ఎమ్ఐఎస్ కోఆర్డినేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, అకౌంటెంట్లు, ఏఎన్ఎంలు, పార్ట్ టైం ఇన్స్ట్రక్టర్స్, మెసెంజర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి పట్టణంలోని ఓంకార్ టిఫిన్ సెంటర్ యజమాని తాళ్లపెల్లి కనుకయ్య, రచయిత తాళ్లపెల్లి శ్రీనివాస్ తండ్రి తాళ్లపెల్లి రాజమల్లు ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్,మాజీ మార్కెట్ చైర్మన్ ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్,వైస్ చైర్మన్ కొత్త గంగారెడ్డి తదితరులతో కలిసి పరామర్శించారు.రాజమల్లు మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.



# డ్రైవర్లు కుటుంబం గురించి ఆలోచిస్తే.... ప్రమాదాలు తగ్గుతాయి

## - ఎంవిఐ కంచి వేణు

సూర్య, హుజురాబాద్



ప్రతి డ్రైవర్ వాహనాలు నడిపేటప్పుడు తన కుటుంబం గురించి ఆలోచిస్తే ప్రమాదాలు సగానికి పైగా తగ్గుతాయని హుజురాబాద్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు అన్నారు. సోమవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని హుజురాబాద్ బస్టాండ్ ఆవరణలో ఆటో డ్రైవర్లతో రహదారి భద్రతా నియమాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎంవిఐ వేణు మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ తన కుటుంబం గురించి, తన వాహనంలో ప్రయాణిస్తున్న వ్యక్తుల కుటుంబాల గురించి, వారి భద్రత గురించి ఆలోచించినప్పుడు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉంటాయని అన్నారు. ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత నియమాలు తెలిసి ఉండాలని, వాటిని పాటించడం వల్ల మన కుటుంబాలు చక్కగా ఉండడంతో పాటు ఎదుటివారి కుటుంబాలు కూడా బాగుంటాయని అన్నారు. ప్రతి వ్యక్తి ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం చేయాలని, కార్లను నడిపే సమయంలో సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని అన్నారు. వాటి వల్ల అనుకోకుండా జరిగే ప్రమాదాల నుండి ఎక్కువ నష్టం జరగకుండా కాపాడుకోగలుగుతామని అన్నారు. రోడ్డు ప్రమాదంలో ప్రాణాపాయం జరిగితే ఎవరూ ప్రాణాలను తిరిగి తీసుకొని రాలేరని, అందువల్లనే సక్రమంగా భద్రత నియమాలు పాటిస్తే బాగుంటుందని అన్నారు. ప్రతి డ్రైవర్ తన లైసెన్స్ తో పాటు వాహన ఇన్సూరెన్స్ ఉండేలా చూసుకోవాలని అన్నారు. రోజురోజుకు వాహనాల సంఖ్య పెరుగుతున్నందువల్ల ప్రతి ఒక్కరికి అవగాహన లేకపోతే ప్రమాదాలు జరిగే అవకాశాలు మెండుగా ఉంటాయని, అందువల్ల ప్రతి ఒక్కరూ రహదారి భద్రత నియమాలు తెలుసుకొని ఉండాలని అన్నారు. చదువుకునే పిల్లలు సైతం భద్రత నియమాలు తెలిసి ఉంటే మంచిదని అన్నారు. నియమాలు పాటిస్తూ వాహనాలు నడిపితే ప్రమాదాలకు దూరంగా ఉండవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు శ్రీకాంత్, నాగరాజు, ఆటో డ్రైవర్లు, ఎస్కే ఫయాజ్, గోపాల్, సాంబయ్య, శరత్, రాజేందర్, పవన్, సందాన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ నిరసన

సూర్య, సిరిసిల్ల టౌన్

రైతులకు రైతు భరోసా కింద 15 వేలకు బదులు 12000 వేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడానికి నిరసిస్తూ సిరిసిల్ల పట్టణ భారత రాష్ట్ర సమితి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.రాష్ట్ర క్యాబినెట్ మీటింగ్ లో రైతు భరోసా కింద 12 వేల రూపాయలు ఇస్తామని ప్రకటించడానికి నిరసిస్తూ పట్టణ బిఆర్ఎస్ నాయకులు స్థానిక చంద్రపేట చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు.రోడ్డుపై బైఠాయించి రేవంత్ రెడ్డి సర్కార్ కు వ్యతిరేకంగా నిరసన తెలిపారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలను, రైతులను కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని ఆరోపించారు.ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి అన్నిటిని మరిచిందన్నారు.రైతులకు రైతు భరోసా కింద 15 వేల రూపాయలు ఇస్తామని చెప్పి ఇప్పటికే ఒక సంవత్సరం ఎగనామ పెట్టిందని ప్రస్తుతం 12000 ఇస్తామనడం సిగ్గుచేటు అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం రేవంత్ రెడ్డి 15 వేల రూపాయలు ప్రతి రైతుకు ఎకరాకు చెల్లించాలని డిమాండ్ చేశారు.రైతుల పక్షాన బిఆర్ఎస్ పార్టీ పోరాటానికి సిద్ధంగా ఉంటుందని ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చకుంటే ప్రజాక్షేత్రంలో కాంగ్రెస్ ను నిలదీస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి,రాష్ట్ర నాయకులు గూడూరు ప్రవీణ్,మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆకునూరి శంకరయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణి,వైస్ చైర్మన్ మంచే శ్రీనివాస్ కౌన్సిలర్లు,రైతులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

సూర్య, సిరిసిల్ల టౌన్



రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో రైతులకు ఇందిరమ్మ భరోసా కింద 12 వేల రూపాయలు, ఇందిరమ్మ ఇల్లు పెన్షన్లు మంజూరు చేసేందుకు నిర్ణయించడాన్ని హర్షిస్తూ సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. సిరిసిల్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్ వద్ద రైతు భరోసా కింద 12 వేల రూపాయలు జనవరి 26 నుండి రైతుల ఖాతాలో వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడాన్ని హర్షిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకం నిర్వహిం చారు. టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పుల్లో ఉన్న రాష్ట్రాన్ని కొద్దికొద్దిగా అధిగమిస్తూ ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు.ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుంటే ఓర్వలేని ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ తప్పుడు ప్రచారం చేస్తూ ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారని ఆరోపించారు. పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ వాళ్లు ప్రజలకు చేసింది ఏంలేదని అన్నారు.ఇచ్చిన ఆరు హామీలను సంవత్సర కాలంలోనే పూర్తి చేసేందుకు సిద్ధమయ్యామని రానున్న రోజుల్లో మరిన్ని పథకాలను ప్రజల ముందుకు తీసుకువస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ వెలుముల స్వరూప రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంగీతం శ్రీనివాస్,గడ్డం నరసయ్య,కాముని వనిత,ఆడెపు చంద్రకళ,సూర దేవరాజు,బొప్ప దేవయ్య,కత్తెర దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.



## రైతు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాపై సంబరాలు

సూర్య, వేములవాడ

తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం జనవరి 26వ తేదీ నుంచి అమలు చేయబోతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు తెలపడంపై వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి టపాసులు పేలుస్తూ, మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రైతుల పార్టీ రైతు సంక్షేమాన్ని కోరుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కొనియాడారు. ఏడాదికి రైతుకు 12 వేల రైతు భరోసా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇల్లు లేని ప్రతి ఒకరికి ఇందిరమ్మ ఇండ్లను ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, పేదల సంక్షేమాన్ని కోరుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని అభివర్ణించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని మరింత ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రో%శీ%డి రాజు, మార్కెట్ కమిటీ, మున్సిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, కనికరపు రాకేష్ డైరెక్టర్లు సాబీర్, వస్తాది కృష్ణ, ఖమ్మం గణేష్, నాయకులు చిలుక రమేష్, పుల్కం రాజు, పులి రాంబాబు, తోట రాజు, కొక్కుల బాలు, ముప్పిడి శ్రీధర్, నాగుల విష్ణు, కొలకాని రాజు, పల్లెపు రాజేందర్, దండుగుల తిరుపతి, దుర్శేతి అరుణ్ తేజ చారి, అక్కన పల్లి నరేష్, తిరుపతి, లింగంపల్లి కిరణ్, షాహిద్, ఇన్నారం సాగర్, తంగేళ్ల గణేష్, తదితరులు ఉన్నారు.

## సేవ ద్వారానే వైద్యులకు ప్రజల్లో గుర్తింపు

### - జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

సూర్య, సారంగాపూర్



సేవ ద్వారానే వైద్యులకు ప్రజల్లో గుర్తింపు లభిస్తుందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు.సోమవారం సారంగాపూర్ మండలం లోని నాగునూర్,పోచంపేట్ గ్రామాల్లో పర్యటించారు.టీకాల విషయం లో ప్రజలు నిర్లక్ష్యం చేయకూడదన్నారు.జగిత్యాల లో మెడికల్ కాలేజ్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి కి రాష్ట్రం లోనే మొదటి అనుమతి జగిత్యాలకు వచ్చిందన్నారు. 14 కోట్ల తో క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణ పనులు పూర్తి కావచ్చాయన్నారు.ప్రజల అవసరాల నిమిత్తం ప్రజల డబ్బు ప్రజలకు అభివృద్ధి కోసం నిధులు కేటాయించడం ప్రజా ప్రతినిధుల భాధ్యత అన్నారు. జగిత్యాల జిల్లా కు 16 మంజూరు కాగా జగిత్యాల నియోజకవర్గం లో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా 14 పల్లె దవాఖానా లు మంజూరు అయ్యాయన్నారు.తనది కాంగ్రెస్ కుటుంబ నేపథ్యం అని,నియోజకవర్గం అభివృది కి నిరంతరం కృషి చేస్తా అన్నారు. రాజకీయాలు ఎన్నికల వరకే అని అభివృద్ధి నిరంతర ప్రక్రియ అన్నారు. పోచంపేట లో గ్రామపంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో ఎంపీడీవో గంగాధర్,నాయకులు రాజేందర్ రెడ్డి,సొల్లు సురేందర్,రమేష్ ఉన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని వినూత్న అవగాహన

సూర్య, హుజురాబాద్



రహదారి భద్రతా నియమాలు పాటించాలని వాటి ద్వారా మన, ఇతరుల ప్రాణాలు కాపాడినట్లు అవుతుందని వాహనదారులకు వినూత్నంగా పోలీసులు, విద్యార్థులు గులాబీ పూలు ఇచ్చి వినూత్నంగా నియమాలపై అవగాహన కల్పించారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలో వరంగల్ - కరీంనగర్ ప్రధాన రహదారిపై హుజురాబాద్ టౌన్ సిఐ సిహెచ్ తిరుమల్ గౌడ్, కేరళ హైస్కూల్ విద్యార్థులు వినూత్న అవగాహనకు నడుం కట్టారు. ఈ సందర్భంగా వారు రోడ్డుపై వెళ్తున్న వాహనదారులను ఆపి హెల్మెట్ ధరించాలని, సీటు బెల్టు ధరించాలని సూచిస్తూ గులాబీ పువ్వులు ఇచ్చారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని ఆయన మాట్లాడుతూ అనుకోని ప్రమాదాలు సంభవించినప్పుడు హెల్మెట్, సీట్ బెల్టు మనల్ని రక్షిస్తాయని అన్నారు. విద్యార్థులు ట్రాఫిక్ రూల్స్ ను వివరించడం హర్షనీయమని అన్నారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ రూల్స్ నిబంధనల ప్రకారంగా వాహనాలను నడపాలని సూచించారు. అతివేగం, అజాగ్రత్తగా నడిపి కుటుంబాలను రోడ్డుపాలు చేయవద్దని సూచించారు. వాహనాల వెంట ధ్రువీకరణ పత్రాలు ఉండాలని, మద్యం సేవించడం, ఫోన్ మాట్లాడుతూ వాహనం నడపడం చేయరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో కేరళ హైస్కూల్ యాజమాన్యం పి. సతీష్, సామాజిక కార్యకర్త నలుబాల వేణుగోపాల్, పలువురు విద్యార్థులు, పోలీసులు పాల్గొన్నారు.

## తిరుపతి, కిరణ్ లను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

సూర్య, హుజురాబాద్



హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మేకల తిరుపతి, మండల అధ్యక్షులు కొల్లూరి కిరణ్ కుమార్ లను సోమవారం కాంగ్రె స్ నాయకులు ఘనంగా సన్మానించారు. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన తిరుపతి, కిరణ్ లను కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు ఎండి. ఖాలీక్ హుస్సేన్, ఇప్పలపల్లి చంద్రశేఖర్, ఉప్పు శ్రీనివాస్ పటేల్, హాలీం, కెఆర్ బిక్షపతి తదితరులు పాల్గొన్నారు. వారు పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు.

## పొత్తూరు వివేకానంద స్కూల్ విద్యార్థులకు కరాటే లో పతకాలు

సూర్య,ఇల్లంతకుంట



మండలంలోని పొత్తూరు శ్రీ వివేకానంద పాఠశాల విద్యార్థులు కరాటేలో మూడు పతకాలను సాధించారు.వరంగల్ జిల్లాలోని పరకాలలో నేషనల్ స్టేడియంలో నిర్వహించిన రాజీవ్ గాంధీ మెమోరియల్ నేషనల్ కరాటే ఛాంపియన్షిప్లో విద్యార్థులకు బంగారు,వెండి,కాంస్య పథకాలు సాధించారు.కె. నిక్షిప్త, పి. ప్రవళిక, ఎం. యశ్వంత్,ఈ. జస్వంత్, డి. అక్షయ్, ఎం. జాషువా,పి. అనిల్, బి.సాత్విక్ విశాల్ జె. సిద్దు గణేష్ టి. చరణ్ తేజ ఏం. సాత్విక్,జీ. రుత్విక్ ఎం. హర్షవర్ధన్ సిహెచ్. శ్రీ వర్ధన్ లు పాల్గొన్నారు.శ్రీ వివేకానంద పాఠశాల యాజమాన్యం ఎం. శ్రీనివాస్ రెడ్డి, జె. పాండరీనాథ్,ఎం. మధుకర్ రెడ్డి లు అభినందనలు తెలిపారు.

## నూర్ బాషా సంఘం అధ్యక్షులుగా మహమ్మద్ హైమద్

సూర్య, వేములవాడ



నూర్ బాషా సంఘం నూతన అధ్యక్ష కార్యవర్గాన్ని సోమవారం వేములవాడ రూరల్ మండలంలోని హన్మాజిపేట్ గ్రామంలోనూర్ బాషా సంఘం సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా మహమ్మద్ హైమద్, క్యాషియర్ మహమ్మద్ సాజిద్,గౌరవ అధ్యక్షులు మహమ్మద్ రఫీక్, ఉపాధ్యక్షుడు మహమ్మద్ అజ్జు, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షబ్బీర్, లను ఎన్నుకోవడం జరిగిందని సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మహమ్మద్ హైమద్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న కుల సంఘం నాయకులకు, సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. సంఘం బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. సంఘంలోని సమస్యలను ప్రజా ప్రతినిధుల, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించే విధంగా పాటుపడతానని అన్నారు. ఈ కార్యక్రమంలోసంఘం సభ్యులు షాదు, అజ్జు, ఇర్ఫాన్, హబీబ్, షారుక్, అజీద్,బాబు,మజీద్, ఇస్తఫా, జావీద్,సమీర్, సల్మాన్, షాదుల్ల, సాదిక్, లతీఫ్, సాజిద్, బాబు, రఫీక్ తో పాటు ఉన్నారు.